# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

సోమవారం 30, జనవరి 2023 16 పేజీలు




## నేడు మధిర నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనం



ఖమ్మం, ప్రభాతవార్త

మధిర నియోజకవర్గ స్థాయి పొంగులేటి శీనన్న అభిమానుల ఆత్మీయ సమ్మేళనం ఈ నెల 30న సోమవారం బోనకల్‌లోని ఎస్ఆర్ కళ్యాణ మండపంలో జరగనుంది. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే ఈ ఆత్మీయ సమ్మేళనానికి మధిర నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని దయాకర్‌రెడ్డి కోరారు.

# సర్వేంద్రియానాం నయనం ప్రధానం

2 లో..

- అంధత్వ రహిత దిశగా కంటి వెలుగు
- మొదటి విడతలో 6లక్షల 31వేల 361మందికి కంటి పరీక్షలు
- రెండో విడతలో ఇప్పటి వరకు 46వేల 547 మందికి కంటి పరీక్షలు



ఖమ్మం, ప్రభాతవార్త

అంధత్వ రహిత తెలంగాణ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టి అమలు చేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని మొత్తం జనాభాను కవర్ చేయడం ద్వారా సార్వత్రిక కంటి పరీక్షలు చేపట్టాలని కార్యాచరణ చేపట్టింది. ఈ కార్యక్రమం ద్వారా పౌరులందరికి కంటి స్క్రీనింగ్, దృష్టి పరీక్ష నిర్వహించడం, కళ్ళద్దాలను ఉచితంగా అందించడం తీవ్రమైన వ్యాధులు నివారణపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతున్నది. ఈ పథకం మొదటి విడతను ప్రభుత్వం 15ఆగస్టు, 2018లో ప్రారంభించి, 8నెలల పాటు నిర్వహించగా, 2వ విడతను ఈ నెల 18న ప్రారంభించింది. కంటి వెలుగు పథకం ద్వారా జిల్లాలోని ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు లక్ష్యంగా



2 లో..

# ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులపై అనుమానాలు

- సెక్టోరియల్ ఆఫీసర్ల ఆదేశంలోనే బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ
- తప్పుడు సమాచారం ఇచ్చిన ఉపాధ్యాయులకు, దానిని ధృవీకరించిన అధికారులకు షోకాజ్ నోటీసులు : డీఈవో

కొత్తగూడెం ఎడ్యుకేషన్ - ప్రభాతవార్త:

ప్రస్తుతం జరుగుతున్న ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులపై అనేక అనుమానాలు ఉన్నాయంటూ ఉపాధ్యాయ సంఘాలు చెప్తున్నాయి. లోకల్ క్యాడర్‌లో నియామకం పొంది ప్రస్తుతం గౌట్ పాఠశాలల్లో ప్రమోషన్ లిస్టులో పేరు చేర్చుకొని అక్రమంగా పదోన్నతి తీసుకోవాలనే దురుద్దేశంతో ఎస్ఆర్ వెరిఫికేషన్ పూర్తి చేసుకున్నటువంటి ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేస్తున్నారు., ముఖ్యంగా సీనియార్టీ లిస్టులలో 610 బదిలీల్లో వచ్చిన ఉపాధ్యాయుల పేర్లు, ఇంటర్ డిస్ట్రిక్, మ్యూచువల్ బదిలీల్లో వచ్చిన ఉపాధ్యాయులు అందరూ కూడా వారి వారి సర్వీసులు కోల్పోయి ప్రస్తుత జిల్లాల్లో జూనియర్‌గా ఉండాల్సి ఉంది. కానీ సీనియార్టీ లిస్టులలో వారి పేర్లను మందుగా ఎంటర్ చేస్తున్నారు. ఇక్కడ విచిత్రం ఏంటంటే సదరు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు ఎస్ఆర్ వెరిఫికేషన్ కూడా పూర్తి చేసుకొని ఉన్నారు. అంటే ఇక్కడ ఎస్ఆర్ వెరిఫికేషన్ చేసేటటువంటి వారికి అవగాహన ఉండి చేస్తున్నారా.. లేదా ముడుపులు ఏమైనా తీసుకొని తూతూ మంత్రంగా ఎస్ఆర్ వెరిఫికేషన్ చేస్తున్నారా.? లేదంటే ఎవరైనా అధికార ప్రోత్భలం,



16లో..

## మతతత్వ విధానాన్ని అడ్డుకోవాలి

- భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశం మనది
- రాజ్యాంగాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలి
- రాష్ట్రంలో బీఆర్ఎస్‌తో పొత్తు పోతే... పోరాటం పోరాటమే
- విలేకరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



8లో...

## శ్రీముత్యాలమ్మ జాతరకు ఏర్పాట్లు ముమ్మరం

- ఫిబ్రవరి 6 నుండి 14 వరకు 9 రోజుల పాటు 22వ జాతర
- భారీగా తరలిరానున్న భక్తులు
- రెండు సంవత్సరాలకు ఒక్కసారి జరిగే జాతర



16లో..

## బలమైన కార్మికోద్యమాలు నిర్మిద్దాం

- సింగరేణి కాంట్రాక్టు కార్మిక హక్కులపై పోరాడుదాం
- ఇఫ్టూ ఆలిండియా కార్యదర్శి ప్రదీప్

# సర్వేంద్రియానాం నయనం ప్రధానం

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ పర్యవేక్షణలో సూక్ష్మ కార్యాచరణ ప్రణాళిక చేసి, ఆచరణకు పకడ్బందీ చర్యలు చేపట్టడం జరిగింది. జిల్లాలో పట్టణ ప్రాంతాల్లో 125వ డివిజన్, వార్డులు ఉండగా, గ్రామీణంగా 589గ్రామ పంచాయతీలు ఉన్నాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాలన్ని 100రోజుల్లో వర్ చేయుటకు(55) కంటి వెలుగు బృందాలు ఏర్పాటు చేసి, ఒక్కో బృందంలో ఒక వైద్యాధికారి, ఒక ఆప్టోమెట్రిస్ట్‌తో పాటు 6నుంచి 8మంది సహాయక సిబ్బంది అంటే సూపర్‌వైజర్ ఏఎన్ఎం, డేటా ఎంట్రీ ఆపరేటర్, ఆశా వర్కర్లుంటారు. ప్రతి బృందానికి ఒక వాహనం ఏర్పాటుతో పాటు, జిల్లాలో 2బఫర్ బృందాలు సిద్ధంగా ఉంచడం జరిగింది. క్వాలిటీ కంట్రోల్ టీమ్ ఏర్పాటు చేసి, కార్యక్రమం అమలు పర్యవేక్షణ చేయడం జరుగుతున్నది. గ్రామ పంచాయతీ భవనాలు, కమ్యూనిటీ హాల్లు, రైతు వేదికలు మొదలగు చోట్ల కంటి వెలుగు శిబిరాల ఏర్పాటు చేయడం జరిగింది. శిబిరంలో ఆటో రిఫ్రాక్టో మీటర్, ట్రయల్ లెన్స్ బాక్స్ విత్‌ఫ్రేమ్, స్నెల్లెన్ చార్ట్, టార్చిలైటు తదితర అవసరమైన పరికరాలు అందుబాటులో ఉంచి, మౌళిక వసతుల కల్పన చేయడమైనది. కంటి పరీక్షలు చేపట్టి అవసరమైన వారికి రీడింగ్ కళ్లద్దాలు పరీక్ష అయిన వెంటనే అందించడం, ప్రిస్కిప్షన్ కళ్లద్దాలు అవసరం వారికి వారం 10రోజుల్లో వారి వారి ఇండ్ల పథకం అందేలా పటిష్ట కార్యాచరణ చేపట్టినట్లు, అవసరమైన వారికి ఆపరేషన్లకు చర్యలు తీసుకుంటున్నారు. శిబిరాల వివరాలు ముందస్తుగా ఆయా డివిజన్, వార్డు, గ్రామ ప్రజలకు టాంటాం ద్వారా పారిశుద్ధ్య ట్రాక్టర్ , ఆటోలలో ఆడియో సందేశం ద్వారా విస్తృత ప్రచారం చేపట్టి తెలియజేయడం జరుగుతున్నది. మున్సిపల్, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆశా, అంగన్వాడీ టీచర్లను ఇంటింటికి వెళ్ళి ఆహ్వాన పత్రికలు అందజేయడం ప్రజలను కంటి వెలుగు శిబిరానికి సమీకరణకు ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా ప్రజా పరిషత్, మండల ప్రజాపరిషత్, గ్రామాల్లో సర్వసభ్య సమావేశాలు నిర్వహించి, ప్రజాప్రతినిధులకు కంటి వెలుగు కార్యక్రమ కార్యాచరణ అందజేసి,. కార్యక్రమ విజయవంతానికి భాగస్వామ్యం చేయడం జరిగింది. జిల్లా మంత్రి, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ చే శిబిరాల ప్రారంభోత్సవం తో పాటు జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగం ప్రతిరోజు కంటి వెలుగు శిబిరాల సందర్శన, పథకం నూటికి నూరుశాతం లక్ష్యం మేరకు కంటి పరీక్షలు చేపట్టి విజయవంతం అయ్యేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టడం జరుగుతుంది.

ఖమ్మం జిల్లాలో మొదటి విడత కంటి వెలుగు కార్యక్రమం ద్వార 2018లో 32కంటి వెలుగు బృందాలను ఏర్పాటు చేసి, 6లక్షల 31వేల 361మందికి కంటి పరీక్షలు చేపట్టడం జరిగింది. రోజుకు సరాసరి 140మందికి పరీక్షలు చేపట్టి 1లక్షా 2వేల 350మందికి రీడింగ్ కళ్ళద్దాలు, 66వేల 691మందికి ప్రిస్కిప్షన్ కళ్ళద్దాలు అందించారు. కంటి వెలుగు 2వ విడత కార్యక్రమాన్ని జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, కేరళ ముఖ్య మంత్రి పినరయి విజయన్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవత్‌సింగ్‌మాన్, ఉత్తర్‌ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అకిలేష్ యాదవ్, సీపీఐ జాతీయ డి రాజాలతో కలిసి ఈ నెల 18న సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కంటి వెలుగు శిబిరంలో లాంఛనంగా ప్రారంభించారు. జిల్లాలో 27జనవరి, 2023 (శుక్రవారం) వరకు 46వేల 6547 మందికి కంటి పరీక్షలు చేపట్టడం జరిగింది. అందులో 21వేల 738మంది పురుషులు, 23 వేల 517మంది స్త్రీలు, 16మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. ఇందులో 23వేల 11మంది కంటి సమస్యలు లేనివారు ఉండగా, 13వేల 812మందికి రీడింగ్ కళ్ళద్దాలు పరీక్షలు జరిగిన వెంటనే అధికంగా, అవసరమైన 8వేల 778 మందికి ప్రిస్కిప్షన్ కళ్ళద్దాలు వారం, 10రోజుల్లో వారి వారి ఇండ్ల వద్దకే అందేలా చర్యలు చేపట్టడం జరిగింది. సర్వేంద్రియానాం నయనం ప్రధానం అంటారు. ఆ కళ్ళు సరిగా లేకపోతే లేకపోతే అన్ని సమస్యలే మన ఇండ్లలో చాలా మంది పెద్దవాళ్ళు తమకు కంటి సమస్యలు ఉన్నా, చూపు తగ్గినా ఆ విషయం బయటకు చెప్పరు. డాక్టర్ దగ్గరికి వెళ్తే డబ్బు ఖర్చు అవుతుందని, రాజీ పడిపోతారు. ప్రజలకు చాలా మేలు చేసే పథకం కంటి వెలుగు పథకం ప్రభుత్వం ద్వారా ఉచిత కంటి పరీక్షలతో పాటు, అవసరమైన మందులు, కళ్ళద్దాలు ఉచితంగా అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం పట్ల ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.



# టిఆర్ఎస్ స్ఫూర్తితో బిఆర్ఎస్ ఆవిర్భవించింది

**-తెలంగాణ నుండి జాతీయ పార్టీ ఆవిర్భవించడం తెలుగురాష్ట్రాల అదృష్టం**

**-కాంగ్రెస్, బిజెపి ప్రజావ్యతిరేక విధానాలను ఎదుర్కోవడానికే బిఆర్ఎస్ ఏర్పడింది**

**-నేనెప్పుడూ పార్టీ గీత దాటలేదు ..**

**క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను**

**-వచ్చే సార్వత్రిక ఎన్నికలలో అధిష్టానం అనుమతితో పోటీ చేసి తీరుతా**

**-మాజీ ఎంపీ సీతారాంనాయక్**

**భద్రాచలం, ప్రభాతవార్త**

భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలంలో స్థానిక రాఘవ నిలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రాత్రికేయుల సమావేశంలో మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాంనాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. తాను బిఆర్ఎస్ పార్టీలో ఒక క్రమశిక్షణ కలిగిన నాయకుడిని అని, తాను ఏనాడు పార్టీ గీత దాటి మాట్లాడలేదని, తనపై అనేక ఆరోపణలు వచ్చినా వాటిలో ఎటువంటి వాస్తవాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా పనిచేస్తున్న సమయంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సేవలలో తన వంతు పాత్ర పోషించినందుకు గుర్తింపుగా భద్రాచలంలో ఆదివారం స్వర్ణపతకంతో పాటు ప్రశంసాపత్రం అందజేసి సన్మానించడం జరిగింది. అట్టి కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం తనపై వస్తున్న ఆరోపణలకు, నేడు భారతదేశ వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిష్కరణ ప్రాముఖ్యతను తెలియజేయుట కొరకు పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేశానని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ నాపై నమ్మకంతో అప్పజెప్పిన ప్రతి కార్యక్రమాన్ని సమర్ధవంతంగా బాధ్యతాయుతంగా నిర్వహించానని, ప్రజలకు దూరంగా ఉంటున్నాననే ఆరోపణలలో వాస్తవం లేదని, నేను ఎప్పటికి ప్రజల మనిషినేనని, ప్రజల్లో ఒక్కడిగానే ఉంటున్నానని అన్నారు.

**-తెలంగాణ నుండి జాతీయ పార్టీ ఆవిర్భవించడం తెలుగురాష్ట్రాల అదృష్టం**

ప్రస్తుత తరుణంలో దేశం అనేక సమస్యలతో సతమతమవుతుంది. ఇటువంటి తరుణంలో తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చిన దమ్మున్న, రోషమున్న కేసిఆర్ లాంటి నాయకుడి సేవలు దేశానికి అవసరం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి భారత రాష్ట్ర సమితి పేరుతో జాతీయ పార్టీ ఏర్పాటు చేయడం దక్షిణ భారతదేశానికి,తెలుగు వారికి గర్వకారణమని, కాంగ్రెస్, బిజెపి పార్టీలు అవలంభించే ప్రజావ్యతిరేక విధానాల వలన దేశం పేదరికం వైపు అడుగులు వేస్తుందని, పేద వాళ్ళు మరింత పేదరికంలోకి వెళ్ళిపోతున్నారని, ప్రజలకు అవసరమైన పెట్రోల్, డీజిల్ వంటి ధరలు బిజెపి పాలనలో రెండితలు దాటి పెరిగాయని అన్నారు. బిజెపి అవినీతిని, ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు సంస్థలకు ధారాదత్తం చేసే విధానాలను సమర్ధవంతంగా ఎదుర్కొని దేశానికి, దేశ పౌరులకు రక్షణ కల్పిస్తూ పోరాటం చేయగల ధైర్య సాహసాలు కలిగిన వ్యక్తి కేసిఆర్ అని అన్నారు. దేశానికి భారత రాష్ట్ర సమితి ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని అన్నారు.

**-వచ్చే సార్వత్రిక ఎన్నికలలో అధిష్టానం అనుమతితో పోటీ చేసి తీరుతా ..**

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ ఆదేశాల మేరకు మహబూబాబాద్ పార్లమెంట్ నుండి పోటీ చేసి తీరుతానని, నేనెప్పటికి ప్రజల మనిషినేనని, నాడు పార్లమెంట్ సభ్యులుగా ఉన్న కాలంలో పార్లమెంట్‌లో భద్రాచలం సమస్యలపై గళమెత్తిన ఏకైక గిరిజన సభ్యుడిని నేనే అని అన్నారు. దక్షిణ భారతదేశం నుండి ఎన్నికైన పార్లమెంట్ సభ్యులు లేవనెత్తే ప్రశ్నలకు పార్లమెంట్‌లో విలువ ఇవ్వరని అన్నారు. భద్రాచలంతో పాటు మరో నాలుగు పంచాయతీలు పోలవరం నిర్మాణంతో పూర్తిగా మునిగిపోతున్నాయని, వీటిపై ప్రత్యేక సర్వే నిర్వహించి నష్టనివారణ చేపట్టాలని, పార్లమెంట్‌లో ఎన్నిసార్లు ప్రశ్నించినా పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. భద్రాద్రి డివిజన్ కష్టసుఖాలలో నేనుంటానని ప్రజల మధ్యలో ఉండి ప్రజల సమస్యలపై నా గళం వినిపిస్తానని, నాపై వచ్చిన అవాస్తవాలను నమ్మవద్దని మరొక్కసారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అరికెల్ల తిరుపతిరావు, భద్రాచలం నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ మానె రామకృష్ణ, సీనియర్ నాయకులు తిప్పన సిద్దులు, గ్రంధాలయ చైర్మన్ మామిడి పుల్లారావు, భాస్కర్, హరిశ్చంద్రనాయక్ పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులపై అనేక అనుమానాలు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రోత్సాహంతో చేస్తున్నారా.? తెలియాల్సి ఉంది. మరి ఇటువంటి తప్పులు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి. అన్ని తెలిసి తెలియనట్టు ఉంటున్నటువంటి, తప్పు చేసిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులపై క్రమశిక్షణాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అదే విధంగా జీవోనంబర్ 3పై ఎటువంటి క్లారిటీ లేని సందర్భంలో విద్యాశాఖ అధికారులు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఈ జీవోపైన, ఏజెన్సీ ప్రాంతంపైన, ఈ షెడ్యూల్డ్ ఏరియా గురించి తక్షణమే పూర్తి సమాచారాన్ని తెప్పించుకోవాలని కోరుతున్నారు. రాష్ట్రపతి ఉత్తర్వులను అనుసరించి 317 బదిలీలు చేపట్టడం జరిగింది. అప్పటి నుంచి ఇప్పుడు కొత్త రోస్టర్ విధానాన్ని అమలు చేయాల్సి ఉంది. అయితే డీఈవో కార్యాలయం పూర్తిగా సెక్టోరియల్ అధికారుల ఆధీనంలో నడుస్తుంది. అందులో ఒక సెక్టోరియల్ ఆఫీసర్‌ను తన విధుల నుంచి తీసేసి తిరిగి పాఠశాలలో జాయిన్ అవ్వడం జరిగింది. కానీ అనధికారికంగా తిరిగి డీఈవో కార్యాలయంలోనే విధులు నిర్వహిస్తున్నాడని, అతనిని వెంటనే పాఠశాలకు పంపించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**– సెక్టోరియల్ ఆఫీసర్ల ఆధీనంలోనే బదిలీలు, పదోన్నతులు ప్రక్రియ...**

డీఈవో కార్యాలయం పూర్తిగా సెక్టోరియల్ అధికారుల ఆధీనంలోనే నడుస్తుందని, ఒక సెక్టోరియల్ ఆఫీసర్‌ను తన విధుల నుంచి తొలగించి పాఠశాలకు పంపిస్తే ఆయన తిరిగి అనధికారికంగా మరలా డీఈవో కార్యాలయంలోనే విధులు నిర్వహించడం ఏంటని పలువురు ఉపాధ్యాయులు ప్రశ్నిస్తున్నారు. బదిలీలు, పదోన్నతులకు సంబంధించి ఓవరాల్ అబ్జర్వర్‌గా ఉన్నటువంటి ఒక సంఘం బాధ్యుడు అయినటువంటి ప్రధానోపాధ్యాయుడిని అక్కడి నుంచి వెంటనే తీసివేయాలని, ఇతనిపై 317 బదిలీలు జరిగినప్పుడు ఆఫీస్ సమాచారాన్ని బయటికి చేరవేస్తున్నారని, ఆ సమయంలో ఫిర్యాదు చేయగా డీఈవో 317 బదిలీల్లో సదరు హెచ్ఎంని దూరంగా ఉంచడం జరిగింది. మళ్లీ ఒక ప్రముఖ యూనియన్ అండదండలతో సదరు అవినీతి పీజీహెచ్ఎం అండదండలతో ఈ బదిలీలు, పదోన్నతులకు అబ్జర్వర్‌గా నియమించడం జరిగింది. ఎటువంటి మచ్చలేని నీతి వంతుడైన ఒక మంచి హెచ్ఎంని అతడి స్థానంలో నియమించాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి. డీఈవో ఆఫీస్‌లో జరిగే ప్రతీ విషయాన్ని ఎప్పటికప్పుడు ఒక ప్రముఖ యూనియన్‌కు మాత్రమే సమాచారాన్ని చేరవేస్తూ మిగతా యూనియన్లకు సమాచారం ఇవ్వడం లేదు. డీఈవో కార్యాలయంలో అత్యంత గోప్యమైన సమాచారాన్ని కూడా సదరు యూనియన్‌కు చేరవేస్తున్నాడని, ఇందులో ఎవరి హస్తం ఉందో తెలియజేయాలని, ఇలాంటివి జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. బాధ్యులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని, బదిలీలు, పదోన్నతులను పారదర్శకంగా జరిపి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు.

**– తప్పుడు సమాచారం ఇచ్చిన ఉపాధ్యాయులకు, దానిని ధృవీకరించిన అధికారులకు షోకాజ్ నోటీసులు : డీఈవో సోమశేఖరశర్మ**



ప్రస్తుతం జరుగుతున్న బదిలీలు, పదోన్నతుల్లో ఏ ఒక్క ఉపాధ్యాయుడికి కూడా ఎటువంటి అన్యాయం జరగదు. ఉపాధ్యాయులు ఎవరూ కూడా అనవసర ఆందోళన చెందవద్దు. అదే విధంగా తప్పుడు సమాచారం ఇచ్చిన ఉపాధ్యాయులకు, దానిని ధృవీకరించిన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నట్లు డీఈవో స్పష్టం చేశారు. లోపాలను సవరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, వాటిని గుర్తించడానికే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, మండల విద్యాధికారులతో టీమ్‌లను ఏర్పాటు చేసి ప్రతీ ఉపాధ్యాయుని వివరాలు వారి సర్వీస్ రిజిష్టర్లతో పరిశీలించడం జరుగుతుంది. గుర్తించిన తేడాలను సరిచేసి రెండవ డ్రాఫ్ట్ జాబితాను రెండు రోజుల్లో విడుదల చేయడం జరుగుతుంది. తదుపరి తుది అభ్యంతరాలు స్వీకరించి వాటిని సరిచేసిన తరువాత అత్యంత పారదర్శకతతో తుది జాబితాను రూపొందించి దానిని కలెక్టర్ అధ్యక్షతన ఉన్న జిల్లా కమిటీకి అనుమతి కోసం నివేదించడం జరుగుతుంది.

# విద్యే భవిష్యత్‌ను అందంగా తీర్చి దిద్దుతుంది

## దేశాభివృద్ధికి విద్యా ప్రమాణాలపై ఆధారపడి ఉంది వ్యక్తిత్వ వికాస బోధకులు పసుపులేటి

**సత్తుపల్లి, జనవరి 29, (ప్రభాతవార్త):** విద్య వ్యక్తి భవిష్యత్‌ను అందంగా తీర్చి దిద్దుతుందని, దేశం విద్యా ప్రమాణాలపై ఆధారపడి ఉంటుందని ప్రముఖ వక్తిత్వ వికాస బోధకులు పసుపులేటి నాగేశ్వరావు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో చదువుతున్న పదోతరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సత్తుపల్లిలోని ఇంటిగ్రేటెడ్ వసతి గృహంలో సత్తుపల్లి ప్రాంత సంక్షేమాధికారి లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాగేశ్వరరావు హాజరై మాట్లాడుతూ పదోతరగతి చదువుతున్న విద్యార్థులు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించేందుకు ఆయా సబ్జెక్టులలో ఉత్తమ ఫలితాల సాధన కోసం ఈ అవగాహన తరగతులు ఎంతో ఉపయోగ పడుతాయని ఆయన అన్నారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి కోట్ల రూపాయలు వెచ్చిస్తుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకొని జీవితంలో ఉన్నంతగా ఎదగాలని ఖమ్మం ఎస్సీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కె. సత్యనారాయణ అన్నారు. పుస్తకం అంటే ప్రపంచ జ్ఞానం, పుస్తకం వ్యక్తిత్వ వికాసం, పుస్తకం చీకటి అనే చిట్టడివిలో దారి చూపే దీపమని ఆయన అన్నారు. విద్యా ప్రమాణాల ఆధారంగానే దేశ అభివృద్ధి ఆధారపడి ఉంటుందని, విద్యార్థులు మంచిగా చదివి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి, పె నుబల్లి, వేంసూరు మండలాలకు చెందిన వసతి గృహాల సంక్షేమాధికారులు బి. వెంకటేశ్వరరావు, దారు గాబి, కృష్ణ, సుజాత,సుశీల, శ్రీనివాస్, స్టాలిన్, పదోతరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వర్గలోకాన్ని తలపిస్తున్న పరకాల వైకుంఠ దామం

**పరకాల- ప్రభాతవార్త**

ప్రతి మనిషి ఆకరి ప్రయాణం ప్రశాంతంగా ముగిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వైకుంఠ దామాలను నిర్మిస్తోంది. ఇందులో అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తూ స్వర్గపూరిగా మారుస్తోంది. పరకాల పట్టణంలో వైకుంఠ దామాన్ని కోటి రూపాయలతో నిర్మిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో సుందరంగా తీర్చిదిద్దడంతో ఇతర పట్టణాలకు మోడల్‌గా నిలుస్తోంది. ఇప్పటి వరకు 90 శాతం వరకు పూర్తియిన వైకుంఠదామం మరో నెలలో అందుబాటులోకి రానుంది. ప్రభుత్వ ఆలోచనలో





భాగంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరకాలలో అధునాతనమైన శవాలను కాల్చివేసే వైకుంఠదామాన్ని నిర్మించాలని ప్రభుత్వం నుండి కోటి రూపాయలు మంజూరు చేయించారు. వైకుంఠదామం వరకు వెళ్లేందుకు రోడ్డు, లైటింగ్ సిస్టమ్, వైకుంఠదామంలోకి అడుగుపెడుతుంటేనే సర్గలోకాన్ని చూసినంత అనుభూతి కలుగుతుంది. వైకుంఠదామం మరో నెలలో అందుబాటులోకి రానుంది. ప్రభుత్వ ఆలోచనలో భాగంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరకాలలో అధునాతనమైన శవాలను కాల్చివేసే వైకుంఠదామాన్ని నిర్మించాలని ప్రభుత్వం నుండి కోటి రూపాయలు మంజూరు చేయించారు. వైకుంఠదామం వరకు వెళ్లేందుకు రోడ్డు, లైటింగ్ సిస్టం, వైకుంఠదామంలోకి అడుగు పెడుతుంటేనే స్వర్గలోకాన్ని చూసినంత అనుభూతి కలుగు తుంది. వైకుంఠ దామం గేటు వద్ద నుండి శవాలను కాల్చి వేసే వేదిక వరకు సీసీ రోడ్డు, స్మశానవాటికలోకి లోపల భాగాం చుట్టు వాకింగ్ చేసేలా నిర్మాణం పక్కనే అందమైన పూల మొక్కలు, పచ్చని చెట్లు ఏర్పాటు చేయనున్నారు. శవాలు కాల్చే సమయంలో బంధువులు, మిత్రులు చూసేందుకు ఎదురుగా క్రికెట్ స్టేడియం టైపులో స్టెప్ బై స్టెప్పు మెట్ల ఏర్పాట్లు, ఇకపోతే వవాల దింపుడుగల్లం వేదిక ఆదేవిధంగా కర్మకాండలు చేసేందుకు రెండు వేదికలు కాటేజీలను తలపించే విధంగా నిర్మించారు. వాటి వక్కనే అధునాతనమైన బాత్రూం టాయిలెట్లు వాటి పక్కనే అస్థికలను దాచేందుకు ప్రత్యేక గదులు అన్నిటికి తోడుగా అత్యంత ఆకర్షణీయంగా ఆధ్యాత్మికత ఉట్టిపడే విధంగా భారీ శివుడు విగ్రహం ఏర్పాటు చేయనున్నారు.

**రెండు నెలల్లోకి అందుబాటులోకి**

**సోద అనిత రామకృష్ణ మున్సిపల్ చైర్మన్**

వైకుంఠ దామాన్ని నెల రోజుల్లో అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నామని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఎంతో సహకరించారని మున్సిపాలిటి పాలకవర్గం స్థానిక కౌన్సిలర్ల సహకారంతో పనులు చురుకుగా జరిగాయని అన్నారు. ప్రభుత్వం నుండి మంజూరైన కోటి రూపాయలతో పరకాల ప్రాంతానికి మంచి వైకుంఠదామం ఉండాలని సహకరించిన ఎమ్మెల్యేకు పాలకవర్గం తరుపున కృతజ్ఞతలు తెలిపారు.



# మన్‌కి బాత్ కార్యక్రమంలో బిజెపి నేతలు

**పరకాల, జనవరి 29, (ప్రభాతవార్త)**

భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో బిజెపి నేతలు నరేంద్రమోడీ మన్‌కీ బాత్ వీక్షించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ, 2014లో పగ్గాలు చేపట్టి నుంచి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా మన దేశాన్ని అంతర్జాతీయ స్థాయిలో, పదవ స్థానం నుంచి ఐదవ స్థానానికి చేరుకున్నా మన్నారు. ఒక పక్క జాతీయ స్థాయిలో మన దేశం అభివృద్ధి



చెందుతుంటే, మన రాష్ట్రం ప్రభుత్వం అవలంభిస్తున్న తీరు, దీనికి విరుద్ధంగా ఉందని అన్నారు. అభివృద్ధిని పూర్తిగా విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నారన్నారు. జాతీయ స్థాయిలో బిజెపి పార్టీ ఏ విధంగా దేశ ఔనత్యాన్ని పెంచుతున్నదో, అదేవిధంగా రాష్ట్రానికి కూడా బిజెపి బిజెపి పార్టీ ద్వారానే తగిన న్యాయం జరుగుతుందని తెలిపారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి జెండా ఎగరడం ఖాయమన్నారు.

### నేడు కామేపల్లి పంచాయితీ కార్యాలయంలో గ్రామసభ

**కామేపల్లి, జనవరి 29 (ప్రభాతవార్త):** కామేపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో సోమవారం ఉదయం 10గంటలకు సర్పంచ్ అజ్మీర రాందాస్ నాయక్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్ ఆదివారం తెలిపారు.ప్రతి ఒక్కరూ సభకు హాజరై స్థానిక సమస్యలను, పలు అంశాలను పంచాయితీ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

## నేరాలు-దారుణాలు

### ఉత్తమ బయో మెడికల్ ఇంజనీర్‌గా రాణికి అవార్డు



**తల్లాడ, జనవరి 29, (ప్రభాతవార్త)**

టిఎస్ ఎంఎస్ఐడి ప్రధాన కార్యాలయంలో బయోమెడికల్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న మర్సకట్ల రాణి టిఎస్ ఎంఎస్ఐడికి చైర్మన్ యర్రోళ్ళ శ్రీను అవార్డు అందజేశారు. మండల పరిధిలోని అంబేద్కర్ నగర్ గ్రామానికి చెందిన మర్సకట్ల బాబూరావు కుమార్తె రాణి గత ఐదు సంవత్సరాల నుండి ఇంజనీర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో ప్రధాన భూమిక పోషిస్తున్న రాణి అవార్డు రావడం పట్ల తెలంగాణ హెల్త్ సెక్రటరి సయ్యద్ అలి ముర్తుజా రిజి, మేనేజింగ్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, చీఫ్ ఇంజనీర్ పి. రాజేంద్రకుమార్, ఈడి ఎం. కౌటిల్య, చైర్మన్ యర్రోళ్ళ శ్రీనుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తన సేవలను గుర్తించినందుకు ఆమె అభినందనలు తెలిపారు.

### పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**తల్లాడ, జనవరి 29, (ప్రభాతవార్త)**

తల్లాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989వ సంవత్సరంలో 10వ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం జరిగింది. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కలయికలో సుమారు 30 మందికిపైగా సమావేశమయ్యారు. సమావేశంలో ముఖ్యంగా రానున్న మే నెలలో నిర్వహించతలపెట్టిన పూర్వ విద్యార్థి సమ్మేళనానికి సంబంధించి ముందస్తు ప్రణాళికకు విద్యార్థులు తగు సూచనలు, సలహాలు అందించారు. ముఖ్యంగా నాటి గురువులతో పాటు ప్రస్తుత గురువుల ఆహ్వానం, సమావేశానికి హాజరు కాని విద్యార్థుల వివరాలు సేకరించి వారికి సమాచారం అందజేయుటతో పాటు సమ్మేళన ప్రణాళిక కార్యక్రమ విధి విధానాలను చర్చించారు. 33 సంవత్సరాల అనంతరం కలుసుకున్న విద్యార్థులు సాయంత్రం వరకు ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

### కిష్టారం ఓసీలో రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి



**సత్తుపల్లి, జనవరి 29, (ప్రభాతవార్త):** సత్తుపల్లి మండలం, కిష్టారం ఓపెన్ కాస్టు గనిలో శనివారం 12, 942 టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించి రికార్డు నెలకొల్పింది. కిష్టారం ఓసీ ఏర్పడిన దగ్గర నుంచి ఇప్పటి వరకు అంత స్థాయిలో ఉత్పత్తి కాలేదని పీవో ఎంవి. నర్సింహారావు, మేనేజర్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఆదివారం అత్యధిక ఉత్పత్తి సాధించినందుకు గాను ఉద్యోగులు, అధికారులను ఈ సందర్భంగా అభినందించారు. అంకిత భావంతో ఇదే తరహాలో రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని సింగల్ షిఫ్ట్‌లో అత్యధిక ఉత్పత్తి సాధించి రిలే సీ ఉద్యోగులను పీవో ఎంవి. నర్సింహారావు, మేనేజర్ వెంకటేశ్వరరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ గద్దె మురళి, వెల్ఫేర్ అధికారి సంధీప్‌లు పాల్గొన్నారు.




# నెరవేరుతున్న ఏజెన్సీ వాసుల "దశాబ్దాల కల"

**-ములకపాడు టూ కొత్తపల్లి వరకు కొనసాగుతున్న రోడ్డు విస్తరణ పనులు**

**-రహదారి పూర్తి అయితే ఆదివాసీ గ్రామాల ప్రజల రాకపోకలు సులభతరం**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలోని అనేక ఏజెన్సీ గ్రామాలను కలుపుతూ మండల కేంద్రానికి వెళ్ళే అత్యంత ప్రధాన రహదారి అయిన ములకపాడు టూ కొత్తపల్లి ఆర్ అండ్ బీకు చెందిన ప్రధాన రహదారి నిర్మాణ విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. దశాబ్ద కాలాలుగా ఏజెన్సీ వాసులు ఎదురుచూస్తున్న ఈ రోడ్డు నిర్మాణ పనులకు ఇటీవల ఆర్ అండ్ బీ శాఖ టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించింది. ములకపాడు గ్రామం నుండి కొత్తపల్లి గ్రామం వరకు సుమారు 20 కిలోమీటర్ల మేర రూ.22 కోట్ల నిధులతో



డబుల్‌రోడ్డు నిర్మాణ పనులను ఇటీవల ప్రారంభించారు. గతంలో ఈ రహదారి సింగిల్‌రోడ్డుగా ఉండడం వల్ల ఆ రహదారి కూడా పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో అనేక మంది వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు సంబవించి అనేక మంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. ముఖ్యంగా దుమ్ముగూడెం మండలంలోని రెండవ ప్రధాన రహదారి అయిన ములకపాడు, కొత్తపల్లి రహదారి సుమారు 25 గ్రామాలను కలుపుకుంటూ వెళ్తుంది. నిత్యం అనేక మంది ఏజెన్సీ గ్రామాల ప్రజలు అనేక పనుల నిమిత్తం మండల కార్యాలయానికి వచ్చి వెళ్ళేసమయంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతుండే వారు. అనేక మంది ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు ఈ రోడ్డు నిర్మాణం కోసం అనేక పోరాటాలు చేశారు. ఎట్టకేలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఈ రోడ్డు నిర్మాణానికి మోక్షం కలిగింది. ఈ రహదారి నిర్మాణం 20 కిలోమీటర్ల మేర 35 కల్వర్ట్‌లతో డబుల్ రోడ్డు, బీటీ నిర్మాణాన్ని అధికారులు చేపట్టారు. ఈ రహదారిపూర్తి అయితే అంతర్ రాష్ట్ర రహదారిగా కూడా గుర్తింపు తెచ్చుకుంటుంది. దుమ్ముగూడెం మండలానికి సరిహద్దున ఉన్న ఛత్తీస్‌ఘడ్, ఆంధ్రప్రదేశ్‌లతో పాటు ఒడిస్సా, తదితర రాష్ట్రాలకు ఈ రహదారి గుండా వాహనదారులు ప్రయాణించే అవకాశాలు మిండుగా ఉన్నాయి. అలాగే దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలకు వచ్చే యాత్రికులకు కూడా ఈ రహదారి ఎంతో సౌకర్యంగా ఉంటుంది. ఏది ఏమైనా దశాబ్దాలకాలంగా ఏజెన్సీ వాసులు ఎదురుచూస్తున్న ఈ రహదారి నిర్మాణ పనులు కొనసాగుతుండడం పట్ల ఏజెన్సీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో బియ్యం అందజేత

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



మండల పరిధిలోని మోరంపల్లి బంజర గ్రామానికి చెందిన బొజ్జ పద్మ, పుట్టి ముత్తమ్మ, దాసరి జానులకు ఆదివారం జాతీయ మాల మహానాడు పినపాక నియోజకవర్గ ఇన్చార్జ్, బూర్గంపహాడ్ మండల అధ్యక్షుడు పిల్లి రవివర్మ, జిల్లా జాతీయ మాల మహానాడు మహిళా అధ్యక్షురాలు బోడ దివ్యల ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు 25 కేజీల బ్యాగ్, 75 కేజీల బియ్యం బ్యాగులను అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ మాల మహానాడు పిల్లి రవివర్మ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు తాటి రవి, పెరుమళ్ళ సురేష్, మీసాల సురేష్, కొట్టే రమేష్, ఆర్ఎంపీ గోవింద్, గడేసుల రమేష్, తుమ్మల బాలకృష్ణ, బత్తుల రమేష్, పర్వ ప్రవీణ్, గడేసుల లాజర్, తాటి శేఖర్, దారావత్ రాంబాబుల సహకారంతో బియ్యంను అందజేశామని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజేపీ నేతలు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ మండలంలోని మోరంపల్లి బంజరలోని బిజెపి మండల అధ్యక్షులు సాయిశ్రీను నివాసంలో ఆదివారం విస్తారక్ కొండి ప్రభాకర్‌తో కలిసి 232 పోలింగ్ బూత్ కమిటీ సభ్యులతో కలిసి మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. చిరుధాన్యాల ప్రాధాన్యత, గోవాలో దివ్యాంగులతో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వివరించారు.

## ఘనంగా డబ్ల్యూపీఎస్ వార్షికోత్సవం

*కొత్తగూడెం, జనవరి 29 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియే షన్ వార్షికో త్సవ వేడుకలను ఆదివారం రుద్రం పూర్ ఆర్‌సీవోఏ క్లబ్‌లో నిర్వహించారు. ఏరియా జీఎం జక్కం రమేష్ పాల్గొని అభినందించారు. ఉద్యోగులకు ప్రతీసారి ఇదే తరహాలో స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో అవకాశాలతో పాటు అవకాశాలు పెంచి విజయాలు సాధించే అవకాశాలు ఉంటాయని అన్నారు. పలు పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో డీవైజీఎం సామ్యూల్ సుధాకర్, ఎండీ రజాక్, మురళి, పాలడుగు శ్రీనివాస్, రామకృష్ణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

**-అఖిలపక్ష రైతుల ఆధ్వర్యంలో దుమ్ముగూడెం సబ్ స్టేషన్ ముందు ధర్నా**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలోని రైతాంగానికి సకాలంలో నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, రైతులు వేసిన పంటలు ఎండిపోకుండా నాణ్యమైన విద్యుత్‌తో పాటు 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేయాలని అఖిలపక్ష రైతుల ఆధ్వర్యంలో దుమ్ముగూడెం సబ్‌స్టేషన్ కార్యాలయం ముందు ప్రధానరహదారిపై ఆదివారం ధర్నా నిర్వహించారు. ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడి అనేక కుటుంబాలు జీవిస్తున్నాయని, అటువంటి జీవనాధారమైన రైతుల పంటలను విద్యుత్ సరఫరాలో



అంతరాయం ఏర్పడటం వలన పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని నాయకులు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి 24 గంటలు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తామని ఇచ్చిన హామీ మేరకు రైతులకు విద్యుత్ అందించే బాధ్యత అధికారులపై ఉందని వారు గుర్తుచేశారు. రైతాంగం నష్టపోకుండా ఉండాలంటే విద్యుత్ సరఫరాను 24 గంటలు అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని దుమ్ముగూడెం ఎన్‌పీడీసీఎల్ ఏఈకు ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కల్లూరి వెంకటేశ్వరరావు, నోముల రామిరెడ్డి, రావులపల్లి పృధ్వీ, అమరవాది శంకర్, యలమంచి వంశీకృష్ణ, కొడాలి లోకేష్‌బాబు, అన్నెం శ్రీనివాసరావు, కొల్లి శ్రీను, రాజేష్, గోపాల్, కాపా వెంకటేశ్వరరావు, నర్సింహాచారి, చెన్నారావు, బొల్లి సత్యనారాయణ, ఆదినారాయణ, వేమల వెంకటేశ్వరరావు, కొండపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎంపీ బంజర వాసులు

**-తల్లిదండ్రులను కోల్పోయిన అభాగ్యుడుకి ఆర్థిక సహాయం**

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

మండల పరిధిలోని మోరంపల్లి బంజర గ్రామంలో తల్లితండ్రి కోల్పోయిన అభాగ్యుడికి బంజర వాసులు ఆదివారం ఆర్థిక సాయం అందించారు. వివరాలలోకి వెళితే సాయి అనే అభాగ్యుడు తండ్రి గత ఆరు సంవత్సరాల క్రితం బొజ్జ శ్రీను అనారోగ్యంతో మృతిచెందగా, బాధితుడి తల్లి పద్మ గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో ఒంటరైన బొజ్జా సాయి భవిష్యత్తు అంధకారంగా మారడంతో బంజర గ్రామవాసులు అభాగ్యుడికి అండగా నిలబడేందుకు లక్ష్మీనారాయణరెడ్డి రూ.5వేలు, వేముల సురేష్ రూ.5వేలు, మూల లక్ష్మీరెడ్డి రూ.వెయ్యి, బిజ్జం వెంకట్రామిరెడ్డి రూ.1000, కురుకుంట్ల చిన్నపరెడ్డి రూ.1000 మరో వ్యక్తి రూ.1000 ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. అంతేకాకుండా బొజ్జా సాయి బంగారు భవిష్యత్తు కోసం భవిష్యత్తులో అండగా నిలబడేందుకు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఆవుల లక్ష్మిరెడ్డి, ఆవుల మహేశ్వర్‌రెడ్డి, గంట క్రాంతి, బర్ల సాగర్, అల్లు శ్రవణ్, కేశ భాను, బండారు సాయి, మేడం సంజీవరెడ్డి, పొందు చిట్టిబాబు, బర్ల బాబు, శనగ మల్లేశ్వరరావు, బర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ప్రస్తుత మున్నూరు కమిటీని రద్దు చేసిన సభ్యులు

**-నూతన కమిటీ ఏర్పాటుకు సన్నాహాలు**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



మున్నూరుకాపు సంఘం స్టీరింగ్ కమిటీ వారి ఆధ్వర్యంలో గోనె దారుగా నివాసం నందు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత మండల కమిటీ కాలపరిమితి అయిపోయినందున పాత కమిటీని రద్దు చేసి కొత్త కమిటీ ఎన్నుకోవడం అత్యవసరం అని ఏకగ్రీవంగా తీర్మానించారు. ప్రస్తుతం ఉన్న కమిటీని రద్దు చేశారు. పాత కమిటీ అధ్యక్షులు, పెద్ద మనుషులు మునుగు కప్పుకున్న కొంతమంది ఒంటెద్దు పోకడలతో అందరిని కలుపుకుంటేనే కుల సంఘం అనేది మరిచి ఎవరినీ లెక్క చేయకుండా ఫిబ్రవరి 5న చేయబోతున్న వన భోజనాలు కార్యక్రమాన్ని బహిష్కరించారని, మండల కమిటీ సభ్యులు, కుల సభ్యులు ఎవరూ హాజరుకావటం లేదు అని మండల మున్నూరుకాపు కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు తోడేటి సత్యనారాయణకి వినతిపత్రం ఇచ్చారు. అంతేకాకుండా రాష్ట్ర నాయకత్వానికి కూడా ఈ సమావేశ ముఖ్య తీర్మానాలను పంపించారు. బూర్గంపహాడ్ మండల మున్నూరుకాపు కుల బంధువులకు, జిల్లా మున్నూరుకాపు నాయకులకు, పత్రికా ముఖంగా తెలియపరుస్తున్నామన్నారు.

# సైంటిఫిక్ అడ్వైజరీ కమిటీ సమావేశానికి పైడిపల్లి

*బోనకల్, జనవరి 29, ప్రభాతవార్త :*
పశ్చిమగోదావరి జిల్లాలో సోమవారం జరగనున్న సైంటిఫిక్ అడ్వైజరీ కమీటీలో పాల్గొనాల్సిందిగా కలకోట గ్రామానికి చెందిన ఆదర్శ రైతు పైడిపల్లి దశరథ రావుకి ఆహ్వానం అందింది. వైరాలోని విజ్ఞాన కేంద్రం సహకారంతో వరి సాగులో ఎన్నో వినూత్న ప్రయోగాలు చేసి విజయం సాధించారు. దశరథ రావు ఈ క్రమంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం అయన్ను స్వయంగా పిలిపించుకొని తాను చేసిన సాగు విధానాలను తెలుసుకున్నారు. సోమవారం జరగబోయే ఎస్ఏసీ సమావేశంలో నేరుగా వెదజల్లే వరిసాగు చేయడంలో ఆయన అనుభవాలను రైతులతో శాస్త్రవేతలతో పంచుకోనున్నారు. వైరాలోని కృషి విజ్ఞాన



కేంద్రంలో పని చేస్తున్నప్పుడు దశరథ రావు గురించి తెలిసిన శాస్త్రవేత్త డా॥ మల్లికార్జున్‌రావు, ఎస్ఏసీ సమావేశానికి ఆహ్వానించారు. గతంలోనూ నేరుగా వరిని వెదజల్లి సాగు చేసే విధానం గురించి ధరకధరావు ద్వారా తెలుసుకున్న రైతు తోటపల్లి జాషువా, తెలంగాణ సోనా రకంతో అధిక దిగుబడులు సాధించారు. అప్పటికే ఆ విధమైన వరిసాగులో విజయం సాధించిన దశరధరావు సాగు విధానాలను తెలుసుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ వరి నాటులో నేరుగా వెదజల్లే పద్దతి ద్వారా వరిపంట సాగుచేస్తే ఎకరానికి రెండు క్వింటాళ్ళు దిగుబడి ఎక్కువ వచ్చే అవకాశం ఉంది. ఇదే పద్ధతిలో పంట పండిస్తే తెలంగాణ రైతాంగానికి సుమారు రూ. 10వేలు కోట్ల పైనే పెట్టుబడి ఆదా అవుతుందని 29 మే 2021న వ్యవసాయ శ్రాఖపై జరిపిన ఉన్నతస్దాయి సమీక్షలో చెప్పారు. అంతటి ఘనత వహించిన దశరధరావు మరీన్ని విజయాలు అందుకోవాలని కలకోట గ్రామం, బోనకల్ మండల రైతాంగం కోరుకుంటున్నది.

# అతుకుల బొంతలు.. గతుకుల రోడ్లు

## మరమ్మతులను గాలికొదిలేసిన అధికారులు గాలిలో కలుస్తున్న ప్రాణాలు

*గుండాల,జనవరి 29 ప్రభాతవార్త:*
మొకాళ్లలోతు గుంతలు.. రోడ్డుకిరువైపులా అత్యంతభయంకరంగా ఎత్తుపల్లాలు ఏర్పడటంతో గుండాల మండలంలోని ప్రధాన బిటిరోడ్లన్నీ అధ్వానంగా తయారయ్యాయి. ఏ రోడ్డును చూసినా వామ్మో అంటూ అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని బికు ్కబిక్కుమంటు ప్రయాణికులు కాలం వెళ్లదీస్తున్నారు. ఇంతటి గతుకులగండంగా మారిన బిటిరోడ్లపై ప్రయాణం చేయాలంటే నిత్యం యమగండాన్ని దాటినట్లే. ప్రభుత్వం ఒకవైపు దెబ్బతిన్న బిటిరోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరిచేయిస్తున్నట్లు పేర్కొంటున్నా అధికారుల నిర్లక్ష్యంపై స్థానిక ప్రజానీకం దుమ్మెత్తిపోస్తున్నారు. సీతరాంపురం క్రాస్‌రోడ్డు నుంచి వెల్మజాలవరకు, సూర్యపేట క్రాస్ నుంచి వయా మరిపడగ మీదిగా సీతరాంపురం వరకు,



గుండాల నుంచి గంగపురం మీదిగా జనగామ క్రాస్ రోడ్డు వరకు, జామచెట్ల బావి క్రాస్ రోడ్డు నుంచి తుర్కలశాపురం, వస్తాకోండూర్ నుంచి వయా బండకొత్తపల్లి మీదిగా దేవరుప్పుల వరకు, జామ చెట్ల బావి క్రాస్ రోడ్డు నుంచి అంబాల వరకు వెళ్లే బీటి రోడ్లు కంకర తేలి లోతైన గుంతలు ఏర్పడి నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్న ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడంలో అధికారులు నిర్లక్ష్యం చూపుతు న్నాని స్థానిక ప్రజాప్రతినిధులు ఆరోపిస్తున్నారు. తుర్కలశాపురం నుంచి మోత్కూరువెళ్లే బీటి రోడ్డు కంకర తేలి పరమ చెత్తగా మారడంతో ఈ రోడ్డు నుంచి ప్రయాణం చేయాల్సిన ప్రయాణికులు వ యా గుండాల మీదిగా వెళ్లాల్సిన దుస్థితి



దాపురించిన కనికరం చూపే నాథుడే కరవయ్యా రు. అతుకుల బొంత..గతుకుల రోడ్లుగా మారిన రోడ్ల దుస్థితిని మార్చేందుకు నిధులు మంజూరి అవుతున్న మరమ్మత్తు పనులు చేపట్టడంలేదని సంబంధిత అధికారులపై స్థానికులు దుమ్మెత్తి పోస్తున్నారు. గ్రామాల్లో బీటిరోడ్లన్నీ మరీ అధ్వా నంగా తయారవ్వడమే కాకుండా మొకాళ్లలోతు గుంతలు ఏర్పడటంతో ఎప్పుడు ఏఉపద్రవం ముంచుకొస్తుందోనని ప్రజలు అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని ప్రయాణం చేయాల్సిన దుస్థితి నెలకొన్నది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిత్యం ప్రాణ గండగా మారిన రోడ్లను ఏలా అబివృద్ధి చేసి ప్రజల ఇక్కట్లను ఏ మేరక తొలగిస్తారో వేచిచూడాల్సిందే.

# మెరుగైన విద్యను అందించాలిః ఎమ్మెల్యే

*హాలియా, ప్రభాతవార్త జనవరి 29:*
గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు పాఠశాల యజమాన్యాలు కృషి చేయాలని ఎమ్మెల్యే నోముల భగత్ సూచించారు. శనివారం రాత్రి హాలియా పట్టణంలో టైం స్కూల్ 5వ వార్షికోత్సవంలో పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి మాట్లాడుతూ పాఠశాల యజమాన్యాలు గ్రామీణ ప్రాంత తల్లిదండ్రులను దృష్టిలో ఉంచుకొని కొంత సేవా దృక్పదంతో కూడా వ్యవహారిస్తూ మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని విశేషంగా అకట్టుకున్నాయి. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, ఎమ్ఈవో బాలునాయక్, డాక్టర్ రవీందర్‌రెడ్డి, మందా నరేందర్‌రెడ్డి, నర్సిరెడ్డి, కోటిరెడ్డి, కౌన్సిలర్లు



ప్రసాద్‌నాయక్, రాజారమేష్, షేక్ అన్వరుద్దీన్, సురభి రాంబాబు, బుర్రి మొగులయ్య, రావులపాటి ఎల్లయ్య పాల్గొన్నారు.

# ఆలయాలకు వెండిగిన్నెల బహూకరణ

*నేరేడుచర్లటౌన్ జనవరి 29 ప్రభాతవార్త*
నేరేడుచర్లలోని అన్నపూర్ణ విశ్వేశ్వరాలయం, శ్రీవిజయదుర్గ ఆలయం, శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయాలకు ప్రముఖ వ్యాపారవేత్త పోతుగంటి నాగేశ్వరరావు సుమారు రూ.12వేల విలువగల వెండి గిన్నెలను ఆదివారం విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్లు రాచకొండ రామకోటేశ్వరరావు, కొణతం ఆదిరెడ్డి,ఆలయపూజారులు ఉగ్రదండి ప్రసాద్‌శర్మ, మొలుగు శ్రీనివాసాచార్యులు, ఇరువంటి శ్రీనివాసశాస్త్రి, పోతుగంటి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.






# నేడు పొంగులేటి ఆత్మీయ సమ్మెళనం

*బోనకల్, జనవరి 29, ప్రభాతవార్త :*
బోనకల్ మండల కేంద్రంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఖమ్మం జిల్లా మాజీ పార్టీమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మధిర నియోజకవర్గ వ్యాప్తంగా తన ఆత్మీయ సోదరులు, అభిమానులు, నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమ్మెలన కార్యక్రమం సోమవారం ఉదయం 10గంటలకు జరగనుందన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీనన్న అభిమానుల అధిక సంఖ్యలో పాల్గొని ఈ ఆత్మీయ సమ్మెళనాన్ని విజయవంతం చేయాలని మండల నాయకులు కోరారు.

## 31వ తేదీన మహింద్రా జీపు వాహనం వేలం పాట

*హాలియా, ప్రభాతవార్త. జనవరి 29:*
హాలియా ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ ఎక్సైజ్ కేసులో పట్టుబడిన ఒక మహింద్రా జీపు వాహనాన్ని ఈనెల 31వ తేదీన వేలం పాట నిర్వహిస్తున్నట్లు స్టేషన్ ఇన్‌చార్జ్ సీఐ వెంకటేశ్వర్లు అదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లో ఒకటి మహింద్రా జీపు చిన్న తరహా సరుకు రవాణా వాహనం ఉన్నదని ఇది ప్రస్తుత మోడల్‌కు చెందిన వాహనం అని పేర్కొన్నారు. వేలం పాటలో పాల్గొనాలనుకునే వారు ముందుగా టోకెన్ అమౌంట్ 5వేల రూపాయలను కట్టాలని తెలిపారు. వాహనం కొనుగోలు చేయని వారి టోకెన్ అమౌంట్‌ను తిరిగి చెల్లించను న్నట్లు పేర్కొన్నారు. అసక్తి గల వారు ఈనెల 31వ తేదీ ఉదయం 11 గం వరకు హాలియా ఎక్సైజ్ స్టేషన్‌లో జరిగే వేలం పాటలో పాల్గొనాలన్నారు.

## అభివృద్ధికి అకర్షితులై పార్టీలోకి వలసలుః ఎమ్మెల్యే భగత్



*హాలియా, ప్రభాతవార్త జనవరి 29:*
బీఅర్‌స్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు అకర్షితులై పార్టీలోకి చేరుతున్నారని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నరు. అదివారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తిరుమలగిరి(సాగర్) మండలం చింతపాలెం గ్రామానికి చెందిన సుమారు 15 కుటుంబాలు బీఅర్‌ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే భగత్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఅర్ నేతృత్వంలో రాష్ట్రం అనేక సంక్షేమ పథకాలతో అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. పార్టీలో చేరిన వారిలో వరదపాక రాజోలు, వరదపాక కాశయ్య, గాలిమట్ట నాగేష్, వరదపాక నాగేష్, వరదపాక రామయ్య, పగిడిమర్రి లాలయ్య, గాలిమట్టి సైదయ్య, పగడిమర్రి సీత, కొండేటీ సైదమ్మ, వరదపాక అంజయ్య, వరదపాక చెన్నయ్య, వరదపాక సామేలు, పగిడిమర్రి లచ్చయ్య, వరదపాక రాజశేఖర్ తదితరులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో పిడిగం నాగయ్య, బిక్షనాయక్, హరికృష్ణ, పెద్దిరాజు, చింతలపాలెం సర్పంచ్ వస్తపురి రామలింగయ్య, ఎంపీటీసీలు భార్గవిశ్రీనివాస్‌రెడ్డి, పెద్దమా కాశయ్య, తిరుమల్, రమేష్‌నాయక్, గుండాల కృష్ణ, వీరబోయిన మల్లీఖార్జున్, రామరాజు, బైసు వెంకటేశ్వర్లు, శివ, కృష్ణ, గోవిందు, పాల్గొన్నారు.

## పుర వీధుల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత

*మేళ్ళచెరువు జనవరి 29 ప్రభాతవార్త*
స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయంలో ఆదివారం జరిగిన పాలకవర్గ సమావేశంలో సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడి ్డ మాట్లాడుతూ మహాశివరా త్రి తిరునాళ్ల జాతర కార్యక్రమాలు దగ్గరకొసు ్తన్నందున పురవీధుల పరిశుభ్రతకు, వీ ధిలైట్ల మరమ్మతులకు, మురికి కాలువల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. మహాశివరాత్రి ఉ త్సవాలు ఉన ్నందున గ్రామ ప్రజలంతా పరిశుభ్రత కార్య క్రమాలకు సహకరించాలని, గ్రామ పంచాయితీ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధతో బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. మహాశివరాత్రి జాతర ఏరా ్పట్ల గురించి, అభివృద్ధి కా ర్యక్రమాల గురించి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో కార్యదర్శి ఇర్ల నారాయణరెడ్డి,




# వీకేఆర్ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే

*లక్ష్మీదేవిపల్లి, జనవరి 29 - ప్రభాతవార్త:*
మండల కేంద్రంలోని మొర్రేడు వాగు వద్ద ఏర్పాటు చేసిన వీకేఆర్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆదివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆస్పత్రి యాజమాన్యాన్ని అభినందించారు. ఈకార్యక్రమంలో ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా నాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, సీనియర్ డాక్టర్ నాగరాజు, ఉర్దూఘర్ కమిటీ చైర్మన్ అన్వర్‌పాషా, డైరెక్టర్లు యాకూబ్ జానీ,



శేషాద్రి వినోద్, రైతు సమన్వయ కమిటీ నాయకులు, ఆస్పత్రి యాజమాన్యం సభ్యులు కృష్ణార్జున్‌రావు, అజయ్, బీఆర్ఎస్ పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా దివ్యోత్సవం

**- ఆదర్శ వివాహం అభినందనీయం**

*కొత్తగూడెం, జనవరి 29 - ప్రభాతవార్త:*



తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం (టీవీపీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు సతీస్ గుండపనేని ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్ వేదికగా సుమారు వెయ్యి మంది దివ్యాంగులు పాల్గొన్న దివ్యోత్సవం దివ్యాంగ మిత్రుల ఆత్మీయం అంగరంగవైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు అతిథులుగా పాల్గొని నూతన ఆదర్శ దంపతులను ఆశీర్వదించారు. అనంతరం దివ్యాంగ కళాకారుల కళా ప్రదర్శనలను వారు తిలకించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎంపీపీ బాదావత్ శాంతి, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, బీజేపీ నాయకులు రంగా కిరణ్, ఎంపీటీసీ భద్రమ్మ, రజాక్, కల్లోజి శ్రీను, నాగమణి, నాగరాజు, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



## రేగా మాట తీరు మార్చుకో..

**- చులకనగా మాట్లాడితే మూల్యం చెల్లించక తప్పదు**

*కొత్తగూడెం, జనవరి 29 - ప్రభాతవార్త:*



ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు మాట తీరు మార్చుకోవాలని, లేకుంటే తగిన మూల్యం చెల్లించక తప్పదని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా హెచ్చరించారు. రేగా కాంతారావు వైఖరి ఏరు దాటి తెప్ప తగలేసే విధంగా ఉంటుందని, అదే దృష్టితో ఇప్పుడు కూడా చులకనగా మాట్లాడితే సహించబోమని ఆయన చెప్పారు. నియోజకవర్గ సీపీఐ కౌన్సిల్ సమావేశం ఆదివారం శేషగిరిభవన్‌లో జరిగింది. వీసంశెట్టి పూర్ణచందర్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...రేగా కాంతారావు కమ్యూనిస్టులతో పొత్తు కుదిరిందని రాజ్యసభ, ఎమ్మెల్సీలు ఇచ్చేస్తే సరిపోతుందని చులకనగా మాట్లాడటం సరైంది కాదన్నారు. ఎమ్మెల్సీల కోసమో, రాజ్యసభ పదవుల కోసమో లేక మార్కెట్ కమిటీల కోసమో బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వడం లేదన్న వాస్తవాన్ని ఆయన గుర్తెరగాలని పాషా సూచించారు. బందెల నర్సయ్య, ముత్యాల విశ్వనాథం, గుత్తుల సత్యనారాయణ, వై.శ్రీనివాస్‌రెడ్డి, వీరస్వామి, వెంకట్, శేషయ్య, పాల్గొన్నారు.

## దివ్యాంగుల్లో మనో ధైర్యం నింపాలి

**- దివ్యాంగుల మధ్య జన్మదిన**

**వేడుకలు జరుపుకున్న నాగ సీతారాములు**

*కొత్తగూడెం, జనవరి 29 - ప్రభాతవార్త:*




దివ్యాంగులకు చేయూతనిచ్చేందుకు ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని టీపీసీసీ మెంబర్ నాగా సీతారాములు అన్నారు. ఆదివారం ఆయన జన్మదిన వేడుకలను కొత్తగూడెం క్లబ్‌లో దివ్యాంగుల దినోత్సవం, ఆదర్శం వివాహం సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరై జరుపుకున్నారు. పోటీల్లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ తన సొంత ఖర్చులతో ప్రత్యేక బహుమతులను అందించారు. ఇదే వేదికపై ఆయన కేక్ కట్ చేశారు. అనాథలు, దివ్యాంగులకు సమాజంలోని సహాయ సహకారాలు అందించేందుకు ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని పేర్కొన్నారు. దివానంయగులను మన పిల్లలుగా భావించి వారిని మనోధైర్యాన్ని నింపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరీంపాషా, కసనబోయిన లక్ష్మణ్, తేజావత్ శ్రీనివాస్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యుత్ వర్కర్ల సమస్యలను పరిష్కరిస్తాం

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 29 ప్రభాతవార్త*

ప్రైవేట్ విద్యుత్ వర్కర్ల సమస్యలను పరిష్కరిస్తానని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్‌హాల్‌నందు తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్, టెక్నిషియన్స్ ఫెడరేషన్ వారు ఏర్పాటు చేసిన నియోజకవర్గ 3వ మహాసభ కార్యక్రమంలో ఎమ్మెల్యే సైదిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వర్కర్ల సంఘం నాయకులు వర్కర్లు ప్రమాదపుటంచున పని చేస్తున్నారని,వారికి ప్రభుత ్వం నుండి బీమా సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేని కోరారు. కాగా స్పందించిన ఆయన ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా కాకుండా ప్రైవేట్ బీమా సంస్థలనుండి బీమా అందించేందుకు సహకారం అందిస్తానన్నారు. పార్టీ సభ్యత్వం పొందిన వారికికూడా బీమాసౌకర్యం ఉందని ఈ విధంగాకూడా బీమా సౌకర్యం కల్పిస్తామని అన్నా రు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ నాయకులు, యూనియన్ సభ్యులు తదితరులు పాలొ్గన్నారు.

## ఘనంగా మార్కండేయ స్వామి రథోత్సవ వేడుకలు

*సంస్థాన్‌నారాయణపురం, జనవరి 29 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రీ శివభక్త మార్కండేయస్వామి కల్యాణ మహోత్సవ వేడులకు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని రాజగోపాల్‌రెడ్డి ప్రారంభించారు. రథోత్సవంలో పాల్గొన్నారు. వేడకల్లో ఉత్సవ కమిటీ ప్రతినిధులు, బిజెపి నాయకులు దోనూరి వీరారెడ్డి, మాజీ సర్పంచు నోముల మాధవరెడ్డి,

## పోస్టల్ పథకాలపై ర్యాలీ

*గరిడేపల్లి జనవరి 29 ప్రభాతవార్త*

పోస్టల్ శాఖ ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు మండలకేంద్రంలోని ఉప తపాలా కార్యాలయం వద్ద నుండి గ్రామంలో పోస్టల్ ఉద్యోగుల ఆధ్వర ్యంలో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్‌పోస్ట్‌మాస్టర్ దారావత్ చందులాల్‌నాయక్, మెయిల్ వర్సల్ గొల్లపల్లి కోటయ్య మాట్లాడుతూ పోస్టల్‌శాఖ అందించే పథకాలైన పిఎల్ఐ, ఆర్పీఎల్ఐలో తక్కువ ప్రీమియం ఎక్కువ బోనస్ లభిస్తుందని ఈ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పిఎంలు నరేష్, వీరాంజనేయులు, బిపిఎంలు పుల్లయ్య, నాగరాజు, రాము, శ్రియాంక, రాంబాబు, ఎబిపిఎంలు మహబూబ్‌ఫాషా, వెంకటాచారి, ఎస్‌కె.సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన పోస్టల్ ఉద్యోగులకు ఘన సన్మానం

*గరిడేపల్లి జనవరి 29 ప్రభాతవార్త*

మండలంలోని తాళ్లమల్కాపురం గ్రామంలో బిపిఎంగా విధులు నిర్వహిస్తున్న రాతికింది నరేష్, గరిడేపల్లి ఎస్‌వోలో ఎబిపిఎంగా విధులు నిర్వహి స్తున్న గుండెపురి వీరాంజనేయులు, డిపార్ట్‌మెంట్ పోస్ట్‌మెన్‌గా పదోన్నతి పొందడంతోపాటు మేడారం ఏబిపిఎంగా విధులు నిర్వహిస్తున్న రామనర్సు దాచారం బిపిఎంగా బదిలీ కావడంతో స్తానిక సబ్‌పోస్ట్‌మాస్టర్ దారావత్ చందులాల్ అధ్యక్షతన మండలకేంద్రంలోని సబ్ పోస్టాఫీస్‌లో వీడ్కోలు సమావేశంఏర్పాటు చేసి వారిని ఆదివారం తోటి ఉద్యోగుల ఆధ ్వర్యంలో ఘనంగా సన్మానించారు. హెడ్ పోస్ట్ మాస్టర్ లక్ష్మినారాయణ, ఎండి.సిరాజుద్దీన్, హుజూర్‌నగర్ సబ్ పోస్ట్‌మాస్టర్ ఖాజామియా, అకౌంటెంట్ రాము,ఉపేందర్‌రెడ్డి, బిపిఎంలు చంద్రయ్య, పుల ్లయ్య, రాము, శ్రీయాంక, ఎస్‌కె.మహబూబ్‌పాషా, వెంకటాచారి,సైదు లు, సంజీవ్, ప్రవీణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

*నేరేడచర్లరూరల్ జనవరి 29 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పదవీ విరమణ పొందిన ఉద్యోగు లు కోరుతున్నారు. 2004 తర్వాత ప్రభుత్వ ఉద్యోగాలలోనికి వచ్చి పదవీ విరమణ పొందిన వారికి పెన్షన్ విదానాన్ని అప ్పటి రాష్ట్ర ప్రభుత ్వం రద్దు చేసింది. ఇటీవల భారతదేశంలోని అనేక రాష్ట్రాలు పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించారు. ఇటీవల సుప్రీంకోర్టు కూడా పెన్షన్ విధానాన్ని అముల చేయాలని కనీస వేతన చట్టాని ్న అమలు చేయాలని తీర్పునివ్వడం గమనార్హం. దేశానికే రోల్ మోడల్‌గా అనేక సంక్షేమపథకాలను అమలు చేస్తున్నతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీ బంపర్ మెజార్టీతో కేంద్రంలో, రాష్ట్రంలో మెజార్టీ సాధించాలంటే సంక్షేమ పథకాలతోపాటు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు.

## స్ఫూర్తి సాహితి సేవారత్న జాతీయ పురస్కారం అందుకున్న శ్రీనివాస్

*మట్టంపల్లి జనవరి 29 ప్రభాతవార్త*

యువ చైతన్య వేల్ఫేర్ సొసైటి స్వచ్ఛంద సేవా సంస్థ వారు స్వామి వివేకానంద, సుభాష్‌చంద్రబోస్ జయంతి ఉత్సవాల సందర్భంగా 2023 జాతీయ పురస్కారాల ప్రదానోత ్సవాలలో భాగంగా మట్టంపల్లి మండలకేంద్రానికి చెందిన ఆర్టీసి కండక్టర్ కర్ల శ్రీనివాస్‌కు సాహితి సేవారంగంలో సేవలు అందిస్తున్న సందర్భంగా స్ఫూర్తిసాహితి సేవారత్న జాతీయ పురస్కారాన్ని అందజేశారు. హుస్నాబాద్ శాసనసభ్యులు డా.వడితల సతీష్‌కుమార్, ప్రోగ్రామ్ కో ఆర్ ్డనేటర్ బ్రహ్మశ్రీ పోలోజు రాజ్‌కుమార్, గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత డా.వంగాల శాంతికృష్ణఆచార ్య, ప్రపరచ ప్రఖ్యాత నృత్య దర్శకురాలు, గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత డా.వెంపటి శ్రావణిలు శ్రీనివాస్‌కు సన్మాన పత్రం, మెమెంటోలను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ముందు ముందు

# గంజాయి రవాణాదారుల అరెస్టు

**కొత్తగూడెం, జనవరి 29 - (ప్రభాతవార్త):**
కొత్తగూడెం త్రీటౌన్ ఎస్సై సోమేశ్వర్ తన సిబ్బందితో శనివారం సాయంత్రం వాహనాలు తనిఖీ చేస్తుండగా భద్రాచలం వైపు నుంచి ఖమ్మం వైపు రెండు బైకులపై వస్తూ పోలీసులను చూసి పారిపోవడానికి నలుగురు ప్రయత్నించగా పోలీసులు వారిని పట్టుకున్నారు. వారి వద్ద ఉన్న బ్యాగులు తనిఖీ చేయగా అందులో 3 కేజీల ఎండు గంజాయి (విలువ రూ.66 వేలు) మూడు పొట్లాలుగా ప్యాక్ చేసుకొని సీలేరు నుంచి ఖమ్మంకు కాలేజ్ విద్యార్థులకు అమ్మడానికి తీసుకొస్తున్నారని తెలిసింది. పట్టుబడ్డ నలుగురిలో అయిలవురం రఘుపతి,



పొడకంటి హేమాన్ జీవన్‌కుమార్, గండం అనీల్‌లు ఒక ముఠాగా ఏర్పడి గతంలో ఖమ్మం, పెద్దపల్లి జిల్లాల్లో గంజాయి కలిగి ఉన్న కేసులలో జైలుకు వెళ్లి వచ్చారు. అదే విధంగా వీరు ఈ నెల 16న రాత్రిపూట సారపాకలో ఇంటి ముందు ఉన్న బైక్‌ని, 21వ తేదీన భద్రాచలం సీఆర్‌పీఎఫ్ క్యాంపు దగ్గర ఒక బైక్‌ని దొంగిలించి అవే బైక్‌లపై సీలేరు వెళ్లి అక్కడ కరణం సాయి అనే వ్యక్తి దగ్గర గంజాయి తీసుకొని తిరిగి అవే బైక్‌లపై నలుగురు ఖమ్మంకు వెళ్తూంగా పట్టుబడ్డారన్నారు. ఆరు ఇచ్చిన సమాచారం మేరకు కొత్తగూడెంలోని గంజాయి సేవించే వారి లిస్టు తయారు చేయబడిందని, త్వరలోనే వారందరిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. పట్టుబడిన నలుగురిని వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపర్చనైందని చెప్పారు.




## దివ్యాంగుల వివాహ మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే

**కొత్తగూడెం, జనవరి 29 - (ప్రభాతవార్త):**



కొత్తగూడెం క్లబ్‌లో తెలంగాన వివిన్న ప్రతిభా వంతుల సంఘం ఆధ్వర్యంలో దివ్యాంగుల వివాహ మహోత్స వ కార్యక్రమానికి ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్గొని దివ్యాంగ వధూవరులను ఆశీర్వదించారు. అక్షింతలు వేసి నవ వధూవరులను ఆయన ఆశీర్వదించి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, కౌన్సిలర్ కోలాపురి ధర్మరాజు, కేకే శ్రీను, టీవీపీఎస్ అధ్యక్షుడు గుండపనేని సతీష్, దివ్యాంగులు పాల్గొన్నారు.

## నేడు డైరెక్టర్ (పా) వీడ్కోలు సభ, సన్మానం

**కొత్తగూడెం టౌన్, జనవరి 29 - (ప్రభాతవార్త):**
సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డైరెక్టర్ (పా) వీడ్కోలు సభ, సన్మాన కార్యక్రమాన్ని సోమవారం ఏర్పాటు చేసినట్లు అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఆంతోటి నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31వ తేదీన డైరెక్టర్ (పా) చంద్రశేఖర్ పదవీ విరమణ పొందనున్నారు. ఈ నేపధ్యంలో సోమవారం సాయంత్రం 4 గంటలకు హెడ్డాఫీస్‌లోని న్యూ కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ వీడ్కోలు సభను ఏర్పాటు చేశామని, డైరెక్టర్లు బలరాం, సత్యనారాయణరావు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని, ఆత్మీయ అతిథులుగా జీఎంలు, ఇతర అధికారులు పాల్గొనున్నారని, హెడ్డాఫీస్‌లోని అన్ని విభాగాల జీఎంలు, హెచ్‌వోడీలు, ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## సేవ్ కాంగ్రెస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి




**చుంచుపల్లి, జనవరి 29 - (ప్రభాతవార్త):**
సేవ్ కాంగ్రెస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకులు డాక్టర్ శంకర్ నాయక్, లక్కినేని సురేందర్‌లు అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పాతయాత్ర విజయవంతం చేయాలని వారు కోరారు. ఆదివారం మండలంలోని విద్యానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీని రక్షించుకునే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని, అసలు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అన్ని నియోజకవర్గంలో బలమైన పట్టు ఉన్నా పార్టీ కానీ అధికార పార్టీ నాయకులు వచ్చినప్పుడు ముందస్తు అరెస్టు చేయడం కాంగ్రెస్ పార్టీలో ఉన్న రాష్ట్ర నాయకులు వెళ్లి వారిన ఇకలవడం వాటి వెనుక ఉన్న ఆంతర్యం ఏంటి, కార్యకర్తలు, నాయకులు అందరినీ అక్రమంగా అరెస్టు చేసి వారిని రెండు రోజులు పోలీసులు తిండి తిప్పలు లేకుండా అనేక ఇబ్బందులు గురి చేస్తుంటే రాష్ట్ర నాయకులు ఖండించాల్సింది పోయి వారిని ఆలింగనం చేసుకోవడం ఏంటని అన్నారు. వచ్చేనెల 6వ తేదీన భద్రాచలంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టిన మహోత్తర హాత్ సే హాత్ జోడో యాత్ర, భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురజాల గోపి, పేటేటి నరసింహారావు, దళ్‌సింగ్ నాయక్, బద్ది కిషోర్, సుదాకర్‌రెడ్డి, వానపాకుల రాంబాబు, మహేష్, పాండురంగ, దేవరాజులు పాల్గొన్నారు.

## రైతులకు 24 గంటల విద్యుత్ సౌకర్యం కల్పించాలి

**ములకలపల్లి, జనవరి 29 (ప్రభాతవార్త :**




రైతులకు 24 గంటల విద్యుత్ సౌకర్యం కల్పించాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ములకలపల్లిలోని సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలని డిమాండ్ చేశారు. యాసంగి పంటల రైతులు కరెంటు సౌకర్యం లేక ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రతి ట్రాన్స్‌ఫార్మర్‌కు ఏపీ స్విచ్ బోర్డును అమర్చాలని డిమాండ్ చేశారు. రైతులకు కేరళ తరహాలో క్వింటాకు 2800 రూపాయలు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘ మండల కార్యదర్శి ఊకంటి రవికుమార్, గోపగాని లక్ష్మీ నరసయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, గొగ్గల ఆదినారాయణ, వర్సా శ్రీరాములు, భూక్యా శ్రీదేవి, గుగులోతు హేమని, జగ్గు, పొడియం రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో గ్రీవెన్స్‌డే

**కొత్తగూడెం, జనవరి 29 - (ప్రభాతవార్త):**
ఈ నెల 30వ తేదీ సోమవారం నాడు జిల్లా సమీకృత అధికారుల సముదాయం కార్యాలయం ఐడీవోసీ నూతన కలెక్టరేట్‌లో ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు డీఆర్‌వో అశోక్ చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వారి ఫిర్యాదుకు సంబంధించిన అంశంపై లిఖిత పూర్వకంగా అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం అవుతుందని, అన్ని శాఖల అధికారులు సకాలంలో పాల్గొనాలని సూచించారు.

## దివ్యాంగ వధూవరులను ఆశీర్వదించిన చలువాది

**పాల్వంచ, జనవరి 29 - (ప్రభాతవార్త):**



దివ్యాంగ మిత్రుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో దివ్యాంగురాలు దీవెన, సర్వాంగుడైన నరసింహారా వుల వివాహం ఆదివారం జరిగింది. వధూ వరులుగా వివాహ బంధంగా ఒక్కటైన సందర్భంగా వారిని పాల్వంచ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కన్వీనర్ చలువాది ప్రకాష్ రూ.3 వేల నగదుతో పాటు ఒక ఎలక్ట్రికల్ రైస్ కుక్కర్‌ను అందించారు. టీవీపీఎస్ అధ్యక్షుడు గుండపనేని సతీష్, నరసింహ కుమార్, ఉప్పల వెంకటేశ్వర్లు, హీరాలాల్, కొదుమూరి కరుణాకర్‌లు పాల్గొన్నారు.

## పాల్వంచ, కొత్తగూడెం డీఎస్పీల బదిలీలు

**పాల్వంచ క్రైం, జనవరి 29 - (ప్రభాతవార్త):**
తెలంగాణలో భారీగా డీఎస్పీలు బదిలీలు జరిగాయి. మొత్తం 41 మందిని ఏకకాలంలో బదిలీ చేస్తూ శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు డీజీపీ అంజన్‌కుమార్. కొత్తగూడెం, పాల్వంచ డీఎస్పీలు కూడా బదిలీ అయ్యారు. కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు స్థానంలో వరంగల్ నుంచి అబ్దుల్ రెహమాన్, పాల్వంచ డీఎస్పీ సత్యనారాయణ స్థానంలో సత్తుపల్లి ఏసీపీ వెంకటేష్ నియమితులయ్యారు.

## గిరిజన సభలను జయప్రదం చేయండి

**సుజాతనగర్, జనవరి 29 - (ప్రభాతవార్త):**
గిరిజన హక్కుల పరిరక్షణ కోసం పుడుు భూముల పట్టాల సాధన కోసం, విద్యా, వైద్యం సౌకర్యాల పెరుగుదల కోసం గిరిజనులు ఐక్యంగా ముందుకు రావాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుగులోత్ ధర్మా పిలుపునిచ్చారు. ఆదివారం మంగపేటలో బానోత్ ఈశ్వర్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వచ్చేనెల 26వ తేదీన జిల్లా గిరిజన సంఘం 3వ మహాసభ జరుపేందుకు నిర్ణయించామని, ఈ మహాసభల జయప్రదం కోసం ఆహ్వాన సంఘంను ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో కున్సోత్ ధర్మా, భూక్యా శంకర్, భద్రు, బానోత్ మధు, రామా, భీమా, హాతీరాం, సీత్యా, లక్ష్మణ్, రవి, రాందాస్, మంగీలాల్, కౌసల్య, లాలి, మంగీ తదితరులు పాల్గొన్నారు.

# 'ఎమ్మెల్యే ఆదేశాలు బుట్టదాఖలు' కథనానికి స్పందన

**-బోరు వేసి మోటారు మరిచారని వార్తా కథనం**

**-అధికారులు స్పందించి మోటారు కూడా వేశారు**

**ములకలపల్లి, జనవరి 29 (ప్రభాతవార్త :**
మండల పరిధిలోని జగన్నాధపురం ప్రధాన సెంటర్‌లో బోరు వేసి మోటారు అమర్చకుండా వదిలేసిన సంఘటనపై ఈనెల 10న 'ఎమ్మెల్యే ఆదేశాలు బుట్టదాఖలు' అనే శీర్షికన వచ్చిన 'వార్త' కథనానికి అధికారులు స్పందించారు.



కథనం వెలువడిన రోజే మోటారును అమర్చారు. అయితే కనెక్షన్ మాత్రం ఇవ్వలేదు. తాజాగా ఆదివారం మోటారుకు కనెక్షన్ ఇవ్వడంతో ఆ గ్రామంలో ప్రజలు మంచినీటి సమస్య తీరిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో తీవ్రంగా మంచినీటి ఎద్దడి ఉందని పలుమార్లు గ్రామస్థులు, మహిళలు ఆందోళనలు సైతం చేసిన దాఖలాలు లేకపోలేదు. తాజాగా పత్రికల్లో కథనాలు రావడంతో ఎట్టకేలకు అధికారులు స్పందించి బోరు వేసిన ప్రదేశంలో మోటారును అమర్చి కనెక్షన్ ఇవ్వడంతో మంచినీటి ఎద్దడి నివారించినట్లయింది. దీంతో కాలనీవాసులు 'ప్రభాతవార్త'కు ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీముత్యాలమ్మ జాతరకు ఏర్పాట్లు ముమ్మరం

**-ఫిబ్రవరి 6 నుండి 14 వరకు 9 రోజుల పాటు 22వ జాతర**

**-భారీగా తరలిరానున్న భక్తులు**

**-రెండు సంవత్సరాలకు ఒక్కసారి జరిగే జాతరలో మొక్కుబడులు తీర్చుకోనున్న భక్తులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : భద్రాచలం ఏజెన్సీలో దుమ్ముగూడెంలో శ్రీముత్యాలమ్మ అమ్మవారి 22వ జాతర నిర్వహణకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లను ముమ్మర పరిచారు. దుమ్ముగూడెంలో తరతరాలుగా వెలసిన గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి 22వ జాతరను ఫిబ్రవరి 6వ తారీఖు నుండి 14వ తారీఖువరకు 9 రోజుల పాటు నిర్వహించేందుకు దేవాలయ కమిటీ, గ్రామపెద్దలు అన్ని సన్నాహాలు ఏర్పాట్లను ముమ్మర పరిచారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి మాఘమాసంలో శ్రీముత్యాలమ్మవారి జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లను ముమ్మర పరిచారు. శ్రీముత్యాలమ్మ అమ్మవారిపై భక్తులకు ఎంతో ప్రగాఢ విశ్వాసం, నమ్మకం ఉండడం వల్ల అంచెలంచెలుగా అమ్మవారి దేవాలయం అభివృద్ధి చెంది రాష్ట్రం నలుమూలలే కాకుండా ఇతర రాష్ట్రాల భక్తులు సైతం అమ్మవారిని దర్శించుకోవడానికి దుమ్ముగూడెం వస్తుంటారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి 9 రోజుల పాటు ఎంతో వైభవంగా అమ్మవారి జాతర జరుగుతుంది.

**-ఉచిత అన్నదానం**

9 రోజుల పాటు నిర్వహించే ఈ జాతరలో దేవాలయానికి వచ్చే భక్తులందరికి ఉచిత అన్నదానాన్ని దేవాలయ కమిటీ నిర్వహిస్తుంది. వేలాదిగా వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అమ్మవారి దర్శనం, తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం పట్ల భక్తులు ఎంతో ఆనందంగా అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులను చెల్లించుకుంటారు. అలాగే జాతర జరిగే 9 రోజుల పాటు రాత్రి సమయంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రేక్షకులను అలరిస్తుంటాయి.





**-ఘనంగా మూడు ఊరేగింపులు**

అమ్మవారి ప్రతిరూపాలైన గరగలను మగవారు ఆడవేషం వేసుకుని గరగలను తలపై పెట్టుకుని మేళతాళాలు, భాజభజంత్రీల నడుమ, మూడవ రోజు, 6వ రోజు, 9వ రోజు మూడు ఊరేగింపులుగా గ్రామంలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ ఊరేగింపు కార్యక్రమంలో అమ్మవారి ప్రతిరూపాలైన గరగలను గ్రామంలో ప్రతి గడప వద్దకు వెళ్లగా భక్తులు గరగలకు హారతులు ఇస్తూ పూజలు నిర్వహిస్తుంటారు. అమ్మవారే తమ గడప వద్దకు వచ్చినంత ఆనందంగా భావించి పూజలు నిర్వహిస్తుంటారు. ప్రతి రెండు సంవత్సరాలకు వచ్చే ఈ జాతరకు ఎంతో మంది భక్తులు ఎదురుచూస్తూ .. దేశంలో ఏ మూల ఉన్న దుమ్ముగూడెం గ్రామం వచ్చి జాతర సమయంలో తమ మొక్కులను చెల్లించుకుంటారు. ముత్యాలమ్మ అమ్మవారి జాతరలో ప్రముఖులు కూడా వచ్చి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేస్తుంటారు.

**-ఏర్పాట్లు ముమ్మరం**

దుమ్ముగూడెం గ్రామంలో నిర్వహించే శ్రీముత్యాలమ్మ అమ్మవారి 22వ జాతరకు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను ముమ్మర పరిచారు. అమ్మవారి దర్శనం సులభంగా దక్కేందుకు క్యూలైన్‌లను నిర్మించారు. చలువ పందిళ్లు, వివిధ రంగులతో అమ్మవారి దేవాలయాన్ని ముస్తాబు చేశారు. అమ్మవారి జాతరలో భారీ సెట్టింగ్‌లు, విద్యుత్ దీపాలు, స్వాగతం బోర్డులను ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శానిటేషన్ పనులు ముమ్మర పరిచారు. ఏది ఏమైనా రెండు సంవత్సరాలకు ఒక్కసారి వచ్చే శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతరను తిలకించేందుకు రెండు కళ్ళు చాలవు అనడంతో అతిశయోక్తి లేదు.

**-జాతరను విజయవంతం చేయండి**

**-ఆలయ చైర్మన్ చుక్కా గణేష్‌రెడ్డి**

దుమ్ముగూడెం గ్రామంలో జరగనున్న శ్రీముత్యాలమ్మ అమ్మవారి 22వ జాతరకు వేలాదిగా భక్తులు తరలి వచ్చి జాతరను విజయవంతం చేయాలని ఆలయ చైర్మన్ చుక్కా గణేష్‌రెడ్డి భక్తులకు విజ్ఞప్తి చేశారు. జాతరను 9 రోజుల పాటు అంగరంగవైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు ముమ్మర పరిచామని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా శానిటేషన్ పనులు, త్రాగునీరు, అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు 9 రోజుల పాటు వచ్చిన భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని రాత్రి సమయంలో వివిధ సాంస్కృతి కార్యక్రమాల్లో ఏర్పాటు చేశామని భక్తులు తాము చెల్లించే మొక్కుబడులను దేవాలయ కమిటీకి అందజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.





## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



## జూలూరుపాడులో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన

జూలూరుపాడు, జనవరి 29 - ప్రభాతవార్త:



మండలంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం పర్యటించారు. మండలంలోని గుండెపుడి, అనంతారం, గ్రామాల్లో ఆయన పర్యటించి మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన జర్నలిస్టు కాళ్లూరి యతిరాజ్‌కుమార్ కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అదే గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ గుమస్తా సిరోజు వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శించారు. లేళ్ల వెంకటరెడ్డి, దుద్దుకూరి మధుసూధన్‌రావు, ధరావత్ రాంబాబుతో పాటు అభిమానులు పాల్గొన్నారు.

## దివ్యోత్సవంలో పాల్గొన్న పొంగులేటి

కొత్తగూడెం, జనవరి 29 - ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన దివ్యోత్సవం, దివ్యాంగ మిత్రుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దివ్యాంగుల సాంస్కృతిక కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో ఊకంటి గోపాలరావు, తూము చౌదరి, ఆళ్ల మురళి, తుళ్లూరి బ్రహ్మయ్య, పిచ్చిరెడ్డి, టీబీజీకేఎస్ రజాక్, చీకటి కార్తీక్, బండా వెంకటేశ్వర్లు, గౌస్ భాయ్, సత్యనారాయణరెడ్డి, తాండ్ర నాగబాబు, ఆయూబ్‌ఖాన్, బాలపాసి, దుర్గారాశి సతీష్, కలకోటి రాజు, ఎంవీ రెడ్డి, రాము, అడపా నవీన్, నిరంజన్‌రెడ్డి, ప్రవీణ్, వరప్రసాద్‌లు పాల్గొన్నారు.



# పెండింగ్ రియింబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలి

**విద్యారంగానికి 30వాతం**

**నిదనులు కేటాయించాలి**

**పీడీఎస్‌యు ఖమ్మం జిల్లా అధ్యక్ష**

**కార్యదరుశ్రలు ఆర్ ఉపేందర్,**

**జి మస్తాన్**



*ఖమ్మం కార్పొరేషన్, జనవరి 29, ప్రభాతవార్త :*

ఖమ్మం జిల్లా ముఖ్య కార్యకర్త సమావేశం లెనిన్ నగర్ సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పాఈర్ట ఆఫీసులో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యు జిల్లా అద్యక్ష కార్యదర్శులు ఉపేందర్, జి మస్తాన్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 3 నుండి జరగబోతున్నాయని, ఈ బడ్జెట్‌లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలని, హాస్టల్స్‌కు సొంత భవనాలను ఏర్పాటు చేయాలని, పెరిగిన ధరలకు అనుకూలంగా హాస్టల్స్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలని, గురుకులాల సమస్యలు పరిష్కరించాలని, వారు పేర్కొన్నారు. కాని కేసీఆర్ ముఖ్యమంత్రి ఏమి పట్టించుకోకుండా మొత్తం విద్యారంగాన్ని పక్కదారి పట్టించిన పరిస్దితి కనపడతా ఉంది. తెలంగాణ రాష్ట్రం వస్తే ఆంద్ర కార్పొరేటర్ విద్యాసంస్ధలను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుంటానని చెప్పిన కేసీఆర్ ఇప్పటివరకు ఏమీ పట్టించుకోకుండా పక్కదారి పట్టించిన పరిస్దితి రోజు కనబడుతుంది. అధిక ఫీజులు వసూలు చేస్తున్న చైతన్య నారాయణ ఇతర ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని, వాటిని రద్దు చేయాలని, కానీ ఇవన్నీ పట్టించుకోకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యా సంస్ధలను కాపాడాల్సిన ముఖ్యమంత్రి ప్రభుత్వ విద్యా సంస్ధలను తీసేసిన పరిస్దితి రోజు బంగారు తెలంగానలో కనబడతుంది. తక్షణమే పెండింగ్‌లో ఉన్న 35కోట్లను స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని, విద్యారంగానికి 30శాతం నిదులుకేటాయించాలని, అన్ని రంగాల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగ పోస్టులు భర్తీ చేయాలని, ఉపాద్యాయులు బదిలీలు జరుగుతున్నాయి. కావున వారికి ఏలాంటి ఇబ్బందులు లేకుండా వాళ్ళ పిల్లలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండ చూడాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి చందు, ఆర్కే సాగర్, ఉదయ్, రవి, ముఖేష్, జ్యోతి, నాగేశ్వరి, శ్రావ్య, ప్రతిభ, అశ్విత, సంధ్య అతనితో పాల్గొన్నారు.




## యువజన కాంగ్రెస్ పోరాట ఫలితమే

**ఎస్సై, కానిస్టేబుల్ పరీక్షల్లో 7మార్కులు కలపడం**

**జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్**

*ఖమ్మం కార్పొరేషన్, జనవరి 29, ప్రభాతవార్త :*



యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గత 2 నెలల పోరాటం వల్లే ఆదివారం ఎస్సై, కానిస్టేబుల్ పరీక్షలలో జరిగిన తప్పులను ఎండకడుతూ అభ్యర్థుల పక్షాన యువజన కాంగ్రెష్ రాష్ట్ర వ్యాప్తంగా అనేక విధాలుగా నిరసన తెలిపారు. ఎట్టకేలకు యువజన కాంగ్రెస్ పోరాటినికి దిగి వచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు తీర్పును అమలు పరుస్తూ 7మార్కులు కలిపి మెయిన్స్‌లో అనుమతి ఇవ్వడం జిరగింది. ఈ నిర్ణయం వల్ల దాదాపు 6వేలపై మంది అభ్యర్థులకు న్యాయం రజరుగుతుందని యడ్డపల్లి సంతోస్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన తప్పులు కొంత మేర సరిచేసుకున్నా దేశంలో ఎక్కడా లేని విధంగా నిబంధనలు పెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్‌ను నిరుద్యోగ యువత క్షమించదని అన్నారు.

# బీటీపీఎస్ రైల్వే లైన్ నిర్వాసితులకు లాటరీ పద్దతిలో ఇళ్ల ప్లాట్ల పంపిణీ

**-ప్రభుత్వ విప్ రేగా చేతుల**

**మీదుగా ఇండ్ల ప్లాట్లకు లాటరీ**



*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి29 :*

మణుగూరు మండలంలో భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్) రైల్వే లైన్ నిర్మాణంలో ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ కాలనీ నిర్మాణంలో భాగంగా ఇండ్ల ప్లాట్లను లాటరీ పద్దతిలో లబ్దిదారులకు ఆదివారం పంపిణీ చేశారు. మణుగూరు మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో జాయింట్ కలెక్టర్ కె.వెంకటేశ్వర్లు, ఆర్డీవో రత్న కళ్యాణి, మణుగూరు తహసీల్దార్ కె.నాగరాజుల ఆధ్వర్యంలో ఇండ్ల ప్లాట్లు లాటరీ పద్దతిలో ఎంపిక చేసి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ విప్ రేగా మాట్లాడుతూ మండలంలోని రామానుజవరం సర్వే నెం.853లో, సమితి సింగారం సర్వే నెం.314 నందు ఇండ్ల ప్లాట్లకు సంబంధించి లాటరీ పద్దతిన లబ్ధిదారులకు పంపిణీ ప్రక్రియ నిర్వహించారు. ఇప్పటికే ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు పరిహారం ప్యాకేజీ అందజేయడం జరిగిందని, ఇప్పుడు ఆర్అండ్ఆర్ కాలనీ కోసం ప్లాట్ల పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ అవకాశం నిర్వాసితులు సద్వినియోగం చేసుకుని ఇండ్లు నిర్మించుకోవాలని అన్నారు. అన్ని రకాల మౌళిక సదుపాయాలు త్వరలోనే కాలనీ నందు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాముననజవరం సర్వే నెం.853లో 25 కుటుంబాలకు 38 ఇండ్ల ప్లాట్లు, సమితిసింగారం సర్వే నెం.314లో 87 కుటుంబాలకు 162 ఇండ్ల ప్లాట్లు లాటరీ పద్దతిన పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మారెళ్ళపాడు ఎత్తిపోతల పథకానికి శుంకుస్థాపన చేసిన రేగా

*అశ్వాపురం,జనవరి29,ప్రభాతవార్త.*

ఉమ్మడి ఖమ్మ ం జిల్లాకు సాగునీరందించేందుకు మండలపరిధిలోని అమ్మగారిపల్లి పంచాయతీ కుమ్మరిగూడెం సమీపంలో గోదావరినదిపై సర్ ఆర్థర్ కాటన్‌దొర నిర్మించిన ఆనకట్ట వద్ద రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టులో భాగంగా,ఇక్కడినుండి వెళ్తున్న నీరు స్థానిక రైతాంగానికి ఉపయోగపడేందుకు తొలివిడతగా బీజీకొత్తూరు వద్ద వున్న పంప్‌హౌస్ నుండి 25వేల కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న మారెళ్ళపాడు ఎత్తిపోతల పథకానికి ఆదివారం ప్రభుత్వవిప్,పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా మండలంలో 17వేల ఎకరాలకు గోదావరి జలాలు అందుతాయన్నారు..పంప్‌హౌస్‌నుండి ఎత్తిపోతల ద్వారా గొందిగూడెం సమీపంలోని ఇసుకవాగు వద్ద గోదావరి జలాలను వదలడం ద్వారా ఇసుకవాగు నుండి మండలంలో అతిపెద్ద సాగునీటివనరైన తుమ్మలచెరువులోకి,కాలువల ద్వారా అశ్వాపురం సమీపంలోని చింతలచెరువు,జగ్గారం సమీపంలోని ఎర్రబొక్కలచెరువు,మిట్టగూడెం సమీపంలోని తీగలచెరువుకు మణుగూరు మండలంలోని తోగ్గూడెం,రేగులగండి చెరువులకు గోదావరి జలాలను అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు.ఈ కార ్యక్రమంలో జెడ్‌పీటీసీ సూదిరెడ్డి సులక్షణ,వైస్‌ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష,కార్యదర్శులు కోడి అమరేందర్,మర్రి మల్లారెడ్డి,పార్టీ ప్రజాప్రతినిధులు,ఇరిగేషన్ అధికారులు,రైతులు పాల్గొన్నారు.



# మారెళ్ళపాడు ఎత్తిపోతల ద్వారా 17వేల ఎకరాలకు గోదావరిజలాలు

*అశ్వాపురం,జనవరి29,ప్రభాతవార్త.*

ఉమ్మడి ఖమ్మ ం జిల్లాకు సాగునీరందించేందుకు మండలపరిధిలోని అమ్మగారిపల్లి పంచాయతీ కుమ్మరిగూడెం సమీపంలో గోదావరినదిపై సర్ ఆర్థర్ కాటన్‌దొర నిర్మించిన ఆనకట్ట వద్ద రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టులో భాగంగా,ఇక్కడినుండి వెళ్తున్న నీరు స్థానిక రైతాంగానికి ఉపయోగపడేందుకు తొలివిడతగా బీజీకొత్తూరు వద్ద వున్న పంప్‌హౌస్ నుండి 25వేల కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న మారెళ్ళపాడు ఎత్తిపోతల పథకంతో మండలంలో 17వేల ఎకరాలకు గోదావరి జలాలు పారనున్నాయి.పంప్‌హౌస్‌నుండి ఎత్తిపోతల ద్వారా గొందిగూడెం సమీపంలోని ఇసుకవాగు వద్ద గోదావరి జలాలను వదలడం ద్వారా ఇసుకవాగు నుండి మండలంలో అతిపెద్ద సాగునీటివనరైన తుమ్మలచెరువులోకి,కాలువల ద్వారా అశ్వాపురం సమీపంలోని చింతలచెరువు, జగ్గారం సమీపంలోని ఎర్రబొక్కలచెరువు, మిట్టగూడెం సమీపంలోని తీగలచెరువుకు మణుగూరు మండలంలోని తోగ్గూడెం,రేగులగండి చెరువులకు గోదావరి జలాలు పారనున్నాయి.

**తీరనున్న తుమ్మలచెరువు ఆయకట్టు**

**రైతుల చిరకాలవాంఛ**

**మర్రి మల్లారెడ్డి,సర్పంచ్,మొండికుంట**

మండలంలో అతిపెద్ద సాగునీటివనరైన 1250ఎకరాలలో విస్తరించిన కాకతీయుల కాలంనాటి తుమ్మల చెరువు వర్షాధారం పైనే ఆధారపడి వుంది. ఆయకట్టు కింద మొండికుంట, మల్లెల మడుగు, రామచంద్రా పురం, నెల్లిపాకబంజర, ఆనందా పురం, సీతారామపురం గ్రా మ పంచాయ తీల రైతులు, వ్యవసాయ కూలీ లు 70యేండ్లకు పైబడి జీవిస్తు న్నారు .వైఎస్సార్ హయాం లో దుమ్ముగూడెం ప్రాజెక్టు నిర్మించాలని తలపెట్టినప్పుడే ఇక్కడినుండి వెళు ్తన్న నీరు ముందుగా మా చెరువు(తుమ్మలచెరువు)నింపాకనే దూరప్రాంతాలకు పంపాలనే స్థానిక రైతుల డిమాండ్ వుండేదని,ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావు చొరవతో ఆయకట్టు రైతుల చిరకాల వాంఛ నెరబోతుందని,ఆయకట్టు పరిధిలోని గ్రామప్రజలు ఆయనకు రుణపడివుంటారు. దీంతో ఆయకట్టుకింద యేటా రెండు పంటలు పుష్కలంగా పండనున్నాయి.




# శ్రీ భవాని లింగమంతుల జాతర ఏర్పాట్లను పరిశీలించిన రేగా



అశ్వాపురం,జనవరి28,ప్రభాతవార్త.

మండలపరిధిలోని రేగులగండిలో యాదవుల ఆరాధ్యదైవం శ్రీ భవాని లింగమంతుల జాతర ఏర్పాట్లను శనివారం ప్రభుత్వవిప్,పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు పరిశీలించారు. ముందుగా ఆయన శ్రీ భవాని లింగమంతుల స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన ంతరం జాతర కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి5,6తేదీలలో జరిగే జాతర పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆలయ కమిటి సభ్యులకు సూచించారు.జాతరకు ముఖ్యమైన కరెంటు,త్రాగునీరు,రోడ్డుసౌకర్యం సింగరేణి ద్వారా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆలయ కమిటిసభ్యులు, యాదవులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## గోదావరిలో వ్యక్తి గల్లంతు

మణుగూరు క్రైమ్,జనవరి 29 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మల్లెపల్లి గోదావరిలో సరదాగా ఈతకోసం వెళ్లిన వ్యక్తి గల్లంతయ్యాడు. స్థానికులు,పోలీసుల వివరాలు ప్రకారం.. మణుగూరు కోటకట్ట ప్రాంతానికి చెందిన నర్సింహరావు ఇంటికి సత్తుపల్లి మండలం సత్యంపేట గ్రామానికి చెందిన సింహాద్రి శ్రీనివాసరావు(40) బంధువుగా వచ్చాడు. ఆదివారం సరదాగా గోదావరిలో స్నానంచేయడానికి వెళ్లి గోదావరిలో గల్లంతయ్యాడు. విషయం తెలుసుకున్న పోలీసులు,ఎస్సై రాజ్‌కుమార్ ఘటన స్థలానికి చేరుకొని గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు. శ్రీనివాసరావు ఆచూకి లభ్యం కాలేదు.సాయంత్రం కావడం వెలుతురు సరిగా లేని కారణంగా గాలింపును నిలపుదల చేశారు. చుట్టపు చూపుగా వచ్చి ఇలా గోదావరిలో గల్లంతు కావడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఎస్సై రాజ్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు 141బెటాలియన్ ఆధ్వర్యంలో ఆదివాసీలకు దుప్పట్లు పంపిణీ

అశ్వాపురం,జనవరి29,ప్రభాతవార్త.

భద్రాచలంలోని 141బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ ఆధ్వర్యంలో మండలంలోని మారుమూల ప్రాంతమైన గొందిగూడెం పంచాయతీలోని గుండ్లమడుగు గ్రామ ఆదివాసీలకు నేడు (సోమవారం)దుప ్పట్లు, వస్త్రాలు, దోమతెరలు, సోలార్ లైట్లు అందజేయనున్నట్లు బెటాలియన్ అధికారులు ఆదివారం వార్త విలేకరికి తెలిపారు.

## గౌతమబుద్ధ మందిరం నిర్మాణానికి స్థలం కేటాయించాలి

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి29 :



మణుగూరు మండలం పీవీ కాలనీ సమీపంలోని వైఎస్ఆర్ నగర్ నందు గౌతమబుద్ధ మందిర నిర్మాణానికి, ఔషద మొక్కల పెంపకానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరుతూ సామాజిక కార్యకర్త ఆంగోతు మంగిలాల్ ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వి.శంకర్‌నాయక్, ఎం.కోటేశ్వరరావు, శివరాంకృష్ణ, నరేష్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరుల ఆత్మీయ సమ్మేళనం

అశ్వాపురం,జనవరి29,ప్రభాతవార్త.

మండల ముస్లిం మైనారిటీ సోదరుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం మండలకేంద్రంలోని దోసపాటి రంగారావు-భారతి కళ్యాణ మండపంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.డి యాకూబ్ పాషా,మసీదు కమిటి అధ్యక్షులు ఎస్‌కే కాజా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు ముస్లిం మైనారిటీ సోదరుల పలు అంశాలపై చర్చించారు.అనంతరం శుక్రవారం ఎన్నికైన ముస్లిం మండల కమిటి సభ్యులను సన్మానించారు. గౌరవ అధ్యక్షులు ఎస్‌డి మస్తాన్,అధ్యక్షులు షేక్ బషీర్, ఉపాధ్యక్షులు ఎస్‌కే అబ్దుల్ బారి,ప్రధాన కార్యదర్శి ఎం.డి అబ్దుల్ అజీజ్, సహాయ కార్యదర్శి ఎస్‌కే జానీ పాషా,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్‌కే బాజీబాబా, హెల్పర్ సెక్రటరీ ఎస్‌కే సత్తార్,ఆఫీస్ సెక్రటరీ ఎం.డి అమర్, కోశాధికారి ఎం.డి అబ్దుల్ అహ్మద్,ముస్లిం సోదరులు అనేకమంది పాల్గొన్నారు.



## మణుగూరు మున్సిపాలిటీలో పర్యటించిన ప్రత్యేక అధికారి అలీమ్

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి29 :



మణుగూరు మున్సిపాలిటీలో ఆదివారం స్పెషల్ ఆఫీసర్ ఎంఎ అలీమ్ పర్యటించారు. ఆయన ఈ పర్యటనలో భాగంగా మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులు వైకుంఠదామ నిర్మాణంతోపాటు నర్సరీ, బృహత్ పట్టణ ప్రకృతి వనంలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మొండికుంటలో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటుచేస్తాం

**-వరుస దొంగతనాల నేపథ్యంలో డీఎస్పీ హామీ**

అశ్వాపురం,జనవరి28,ప్రభాతవార్త.

మొండికుంటలో జరుగుతున్న వరుస దొంగతనాల నేపథ్యంలో గ్రామంలో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేస్తామని మణుగూరు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ రాఘవేంద్రరావు తెలిపారు.శుక్రవారం సాయంత్రం పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ మర్రి మల్లారెడ్డి అధ్యక్షతన ప్రజలకు ఏర్పాటుచేసిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా వుండాలని,గ్రామంలోని ప్రధాన కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు వాటిని నిత్యం పర్యవేక్షించాలని,అనుమానిత వ్యక్తులు గ్రామంలో సంచరించినపుడు వెంటనే 100కాల్ చేయాలని,పోలీసులు ప్రతిరోజు రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ అవగాహనా సదస్సులో ఎంపీటీసీ కమటం నరేష్,మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి,అశ్వాపురం సీఐ సీహెచ్ శ్రీనివాస్,ఎస్సై సముద్రాల జితేందర్,పోలీసు సిబ్బంది గ్రామస్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## అనాథల అరిగోస దీక్షను విజయవంతం చేయాలి

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్**

పరకాల జనవరి 29, ప్రభాతవార్త



'అనాథల అరిగోస' దీక్షను విసయవంతం చేయాలని ఎమ్మార్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ ఒక ప్రకటనలో కోరారు. అనాథలకు సీఎం కేసిఆర్ ఇచ్చిన హామీలు, మంత్రివర్గం ఉపసంఘం చేసిన ప్రతిపాథనలు గుర్తు చేసేందుకు 30న ఇందిరాపార్కు వద్ద అనాథల అరిగోస పేరుతో దీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీఎం కేసిఆర్ అనాథలకు ఎన్నో హామీలు ఇచ్చి నేటికి ఏడు సంవత్సరాల ఏడు నెలలు అయ్యిందని ఇప్పటికీ అవి నెరవేర్చకుండా మోసం చేశారని విమర్శించారు. ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు మద్దతిస్తే అనాథల సమస్యలు పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. యాదగిరిగుట్టలో అనాథలకు రెసిడెన్షియల్ స్కూల్ కట్టిస్తాననీ నమ్మబలికిన కేసిఆర్ రాష్ట్రంలో ఎక్కడా కట్టలేదని తెలిపారు. కరోనా సమయంలో ఎంతో మంది పిల్లలు అనాథలయ్యారనీ, రెండేండ్లలో అనాథల సంఖ్య పెరిగిందన్నారు. వారి గురించి అధ్యాయనం చేసి మరిచిపోవడం సీఎంకే చెల్లుందని ఎద్దేవా చేశారు. అనాథలకు గురుకులాలు ఏర్పాటు చేసి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని కోరారు. అనాథలకు కేజీ టూ పీజీ ఉచిత విద్యనందించాలనీ, ఐదు శాతం రిజర్వేషన్లు కేటాయించాలని, అనాధాశ్ర యాలకు ప్రోత్సహకాలు అందించాలని డిమాండ్ చేశారు. అనాథల కోసం మందకృష్ణ మాదిగ తలపెట్టిన పోరాటానికి ఆయా రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ఎన్జీవోలు మద్దతు ప్రకటించాయని తెలిపారు.

## ప్రీమియర్ వర్కర్ల సమ్మెకు ఐఎన్‌టీయూసీ మద్దతు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి29 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ కార్మికుల సమ్మె శిబిరాన్ని ఆదివారం ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు వెలగపల్లి జాన్ సందర్శించి సంపూర్ణ మద్దతు తెలిపారు. యాజమాన్యం వెంటనే స్పందించి కార్మికుల జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భద్రం, నారాయణ, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# బొగ్గు కాటా కార్మికుల బతుకులు మారేదెన్నడు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: సింగరేణిలో పనిచేస్తున్న బొగ్గు కాటా కార్మికుల బతుకులు రోజురోజుకు అధ్వాన్నంగా మారుతన్నాయని వారి బుతకులు మారేదెన్నడోనని జేపీసీ నాయకులు యాకూబ్‌షావళి, యం.సూర్యనారాయణ అన్నారు. ఆదివారం జేకే ఓసీ డీఈబ్లాక్ కాటావద్ద సమ్మె సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందల కోట్ల రూపాయలు లాభాలు వచ్చినప్పటికీ కాటా కార్మికులకు మాత్ర పూటగడవని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. బొగ్గు కాటా వద్ద నిత్యం బాడీ లారీల మీద బొగ్గును తీస్తూ బొగ్గును వూస్తూ ప్రమాదాల బారినపడినప్పటికీ



విధులు నిర్వహిస్తూ సంస్థను లాభాల్లో నడిపిస్తున్న కాటా కార్మికుల జీవితాల్లో మాత్రం ఆనందం లేకుండా పోయిందని అన్నారు. కాటా వద్ద లారీలతో రద్దీగా ఉండే ప్రాంతంలో, బంకర్ల వద్ద ఎప్పుడు ఎటునుంచి ఎటువంటి ప్రమాదం జరుగుతుందోననే భయంతో కార్మికులు విధులు నిర్వహిస్తూ సంస్థకు వెలుగులు నింపుతున్నారని తెలిపారు. లారీ యజమానులు కాటా కార్మికుల కూలి రేట్లు పెంచే విషయంలో జాప్యం చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యజమానులు వెంటనే కూలీ రేట్లను పెంచాలని లేని పక్షంలో ఫిబ్రవరి 10వ తేదీ తర్వాత ఏ క్షణంలోనైనా సమ్మెకు వెళ్లనున్నట్లు తెలిపారు. గతంలో సైతం ఒప్పందాలు చర్చల ద్వారానే సమస్యలను పరిష్కరించుకున్న విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పటికైనా యజమానులు కాటాకార్మికుల కూలీ రెట్లను పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో దుర్గారావు, వీరస్వామి, పి.నారాయణ, కృష్ణ, రామ్మూర్తి, గోవర్ధన్, లక్ష్మణ్, సంపత్, యాకూబ్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటుచేయాలి

– గోపా జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్

మహబూబాబాద్, ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలో లయన్స్ క్లబ్ భవనంలో గౌడ అఫిషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను గోపా జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆదివారం ఆవిష్కరించారు. గోపా జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్, గోపా రాష్ట్ర నాయకులు బిక్కి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని





ఏర్పాటుచేయాలని అందుకు గోపా ఆధ్వర్యంలో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు గౌడ సామాజిక వర్గంలో ప్రతిభ కలిగి ఉండి ఆర్థిక ఇబ్బందులతో అవకాశాలు కోల్పోతున్నవారికి గోపా అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ స్థాయిలో ఉత్తమ సర్పంచ్‌గా ఎన్నికైన తొర్రూరు మండలం వెంకటాపురం గ్రామ సర్పంచ్ శీలం లింగన్నను అభినందించారు. అదేవిధంగా జాతీయ స్థాయిలో షూట్‌బాల్ పోటీలకు ఎంపికైన నెల్లికుదురు మండలానికి చెందిన జాహ్నవిని సత్కరించి ఆర్థిక సాయం అందచేశారు. జైపూర్‌లో జరిగే ఈ పోటీలో మంచి ప్రతిభ ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో గోపా జిల్లా కార్యదర్శి బెల్లంకొండ శ్రీనివాస్ గౌడ్, కోశాధికారులు, గోపా తొర్రూరు, మహబూబాబాద్ డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు, గోపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి పండుగను విజయవంతం చేయాలి

- మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి

మహబూబాబాద్, ప్రభాతవార్త: పట్టణంలో ఫిబ్రవరి 5న నిర్వహించే బొడ్రాయి పున:ప్రతిష్టాపనలో భాగంగా ఆదివారం మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 1వ తేది నుండి 5వ తేదీ వరకు జరగనున్న బొడ్రాయి పున:ప్రతిష్టాపన కార్యక్రమాలను వివరిస్తూ గోడపత్రికలను ఆవిష్కరించారు. 1న బొడ్రాయి శోభాయాత్ర, 2న పాత బొడ్రాయి తీయడం, 3వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుండి 4వ తేదీ మధ్యాహ్నం 2 గంటల వరకు నిరంతరం జలాభిషేకం, సాయంత్రం 5 గంటలకు యాగశాల వద్ద కుంకుమ పూజ కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం, 5వ తేదీ



ఉదయం 4:49 ని॥లకు బొడ్రాయి పున: ప్రతిష్టాపన, ఉదయం 8 గంటలకు కులానికి ఒక బోనం బొడ్రాయి వద్దకు తీసుకురావాలి, ఉదయం 9:30 నుండి 11 గంటల వరకు బలిముద్ద వేయడం జరుగుతుంది. ఆ సమయంలో అష్టదిగ్బంధనం చేయడం వలన గ్రామ పొలిమేరల వద్ద రాకపోకలు నిలిపివేయబడును. ఉదయం 11 గంటల తరువాత సమీప గ్రామ దేవతల వద్ద యాటలు, కోళ్ళు కోసుకోవాలి. బొడ్రాయి వద్ద జంతుబలులు చేయరాదన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బొడ్రాయి పున:ప్రతిష్టాపన కొరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని, పట్టణ పరిధిలోని ప్రతి ఒక్కరు బొడ్రాయి పున:ప్రతిష్టాపన మహోత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి. ఫరీద్, నాయకులు మార్నేని వెంకన్న, పర్కాల శ్రీనివాస్ రెడ్డి, మాలె నాగేశ్వరరావు, గద్దె రవి, ఎడ్ల రమేష్, అజయ్ సారధి, సూర్ణపు సోమయ్య, పిల్లి సుధాకర్, ఆకుల హరిప్రసాద్, కౌన్సిలర్లు ఎడ్ల వేణుమాధవ్, కర్పూరపు గోపి, గోగుల రాజు, పోతురాజు రాజు, మార్నేని రఘు, గుండా రాజశేఖర్, దాసరి రావిష్, యాళ్ల పుష్పలత, బి. నీరజ, విజయమ్మ, బాలు, బుజ్జి వెంకన్న, డౌలాగర్ శంకర్, ఖలీల్, నిమ్మల శ్రీనివాస్, కుల సంఘ పెద్దలు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రామిక మహిళలు హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ప్రభాతవార్త: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాల వలన మహిళల హక్కులు కాలరాయడంతో భద్రత లేక దౌర్జన్యాలు పెరిగిపోయాయని శ్రామిక మహిళలు హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జి. సరోజ అధ్యక్షతన శ్రామిక మహిళ జిల్లా స్థాయి సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు



జీతం లేని సేవ, సంరక్షణ, పౌష్టికాహారం అందించే పనులు చేస్తున్న స్కీంవర్కర్లను కార్మికులుగా గుర్తించకుండా కనీస వేతనాలు అమలు చేయకుండా ప్రభుత్వాలు శ్రమదోపిడీకి పాల్పడుతున్నాయని విమర్శించారు. పని ప్రదేశాల్లో శ్రామిక మహిళల వేతనాలు, గౌరవం, పదోన్నతుల విషయంలో తీవ్ర వివక్షకు, అవమానాలకు గురవుతున్నారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శ్రమకు తగిన గుర్తింపు ఇవ్వాలని, పురుషులతో సమానంగా కనీస వేతనాలు చెల్లించాలని, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ చింత మౌనిక, కో కన్వీనర్లు గుగులోతు సరోజ, తోట పుష్ప, నాయకులు కృష్ణవేణి, సంధ్య, శోభ, ఉమ, భాగ్యమ్మ, రేణుక , అరుణ, స్వప్న, రవళి, లలిత, సునీత, తదితరులు పాల్గొన్నారు.

..................................

# ఇల్లెందు వార్త



## కార్మికుల సమ్మెకు సీఐటీయూ సంఘీభావం

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్, ఎంపీహెచ్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ తమ సమస్యల పరిష్కారం కోరుతూ 26 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ అధికారులు, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని సిఐటీయూ జిల్లా నాయకులు అబ్దుల్ నభి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు కార్మికులు చేస్తున్న సమ్మెకు ఆయన సంఘీ భావం తెలుపుతూ మాట్లాడారు. కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించకుండా అధికారులు, ప్రభుత్వం తాత్సారం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వసతి గృహాల్లో ఎన్నో ఇబ్బందులున్నప్పకటికీ కూడా విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా ఇన్ని రోజులు విధులు నిర్వహించారని ఇప్పుడు ఆర్థిక ఇబ్బందులతో విధులు నిర్వహించలేని పరిస్థితుల్లో సమ్మెకు దిగాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వర్కర్ల సమస్యపై వెంటనే స్పందించాలని లేని పక్షంలో భవిష్యత్తులో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ, జయ, అంజమ్మ, శైలజ, విజయ, భారతి, సుధ, దీప, వెంకటలక్ష్మి, రమా, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యం

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఇల్లెదంఉ నియోజకరవ్గం ఇల్లెందు మండలం పూబెల్లి గ్రామ పంచాయితీ నందు రాహుల్ గాంధీ పాదయాత్ర సందేశాన్ని గడపగడపు తీసుకెళ్తున్నట్లు నియోజకరవ్గ నాయకులు చీమల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు ఆదివారం పూబెల్లిలో రాహుల్ గాంధీ సుదీర్ఘ పాదయాత్ర, బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతున్న అంశాలతో కూడిన కరప త్రా లను ప్రజలకు అందజేస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్నట్లు చీమల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ,బీ బ్లాక్ అధ్యక్షులు జలీల్, తాడెం స్రామాట్, మండల పార్టీ అధ్యక్షులు పులి సైదులు, ఇల్లెందు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎట్టి హరికృష్ణ, ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షులు ధన్‌సింగ్, మండల ప్రచార కార్యదర్శి ధనసరి రాజు, సుదిమళ్ల ఉపసర్పంచ్ ఊకే కృష్ణ, మూతి ఎల్లమ్మ, మచ్చ సమ్మక్క, పాల్గొన్నారు.

## ప్రవేట్ ఏజెన్సీలు సింగరేణి విద్యుత్తు స్తంబాలపై వేసిన కేబుల్స్ తొలగించాలి : జీఎం



ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందు ఏరియాలో సింగరేణి సంస్థ ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంబాలపై ఉన్న ఇంటర్నెట్, కేబుల్ టీవీల కేబుల్స్ తొలగించాలని ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు తెలిపారు. ఆదివారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తరచూ జరుగుతున్న తనిఖల్లో భాగంగా ఒక ఇంటర్నెట్ ప్రొవైడర్ కేవీ ఇండస్ట్రియల్ ఫీడర్‌పై (ఓఎఫసీ) కేబుల్ వేస్తున్నట్లు గుర్తించామన్నారు. ఆ పనిని వర్స్ షాపు సిబ్బంది అడుకున్నారని, ఆ కేబల్ బండిల్‌ను భద్రతా సిబ్బందితో తొలగించామన్నారు. కాలనీల్లో 33 కేవీ, 3.3 కేవీ సన్తంబాలపై టీవీ నెట్వర్క్ కేబుళ్లు వేసినట్లు గుర్తిం చామన్నారు. 33 కేవీ, 3.3 కేవీ కరెంట్ స్తంబాలు చాల ప్రమాదకరమని, వాటిపై పని చేసేటప్పుడు వారి ప్రాణాలకే ప్రమాదమని తెలిపారు. ఎలక్ట్రికల్,

# సలామ్ మోహన్‌కుమార్.,!

## ఎస్ఐ స్థాయి నుండి అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ స్థాయికి అంచెలంచెలుగా ఎదిగిన మోహన్‌కుమార్





***దమ్మపేట, జనవరి 29 ప్రభాతవార్త:***
మండలంలోని మారుమూల ఏజెన్సీ గ్రామంలో జన్మించి నేడు అసిస్టెంట్ పోలీస్ కమీషన్‌గా బాధ్యతలు చేపడుతూ పలువురికి ఆదర్శంగా నిలవడంతో పాటు, అంచెలంచెలుగా ఎదిగి మండలానికి మంచి గుర్తింపు తీసుకువచ్చారు. ఆయనే మండలంలోని పట్వారిగూడెం గ్రామానికి చెందిన శ్రీరాముల రామకృష్ణారావు-లక్ష్మిపారిజాతం దంపతుల నాల్గొవ సంతానం అయిన శ్రీరాముల మోహన్‌కుమార్. మోహన్ కుమార్ 7వ తరగతి వరకూ పట్వారిగూడెం ప్రాధమికోన్నత పాఠశాలలో విద్యాభ్యాసం సాగగా తదుపరి అశ్వారావుపేటలో వసతి గృహంలో ఉంటూ 10వ తరగతి చదివారు. ఇంటర్, డిగ్రీ సత్తుపల్లిలో చదవగా ఉన్నత చదువులను ఉస్మానియా యూనివర్శిలో చదివి అక్కడే ఐపిఇఎస్ చదవాలనే ఆకాంక్షతో ఆ దిశగా అడుగులు వేశారు.

ఈ క్రమంలో 1995లో ఎస్ఐ ఎంట్రన్స్ పరీక్ష వ్రాసిన ఆయన ఉత్తీర్ణత సాధించి హైద్రాబాద్ ఓల్డ్ సిటీలోని చార్మినార్ పరిధిలో ఎస్ఐగా తొలి బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుండి ఆయన ఎస్ఐగా శాంతిబద్రతలను సమర్తవంతంగా వ్యవహరించడంతో టాస్క్ ఫోర్స్ సిఐగా, పంజాగుట్ట సిఐగా పదోన్నతి పొంది బాధ్యతలు నిర్వహించారు. అనతి కాలంలోనే పలు విజయాలను అందుకున్నారు. కోవిడ్ సమయంలో డిఎస్పీగా పదోన్నతి పొంది సూర్యపేటలో అప్పటికే విధులు నిర్వహిస్తున్న మోహన్‌కుమార్ సమర్థవంతమైన విధులు నిర్వహించి ప్రజల, అధికారుల మన్ననలు పొందారు. ఈ క్రమంలో యూనియన్ హోం మినిస్టర్ మెడల్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్విస్టిగేషన్, సేవా పతకం, ఉత్కృష్ణ సేవా పథకంతో పాటు క్యాస్ రికార్డులు, జిఎస్‌సి, ఎస్ఎస్ఇలు కలిపి మొత్తం దాదాపు 516రివార్డులు దక్కించుకున్న పోలీస్ అధికారిగా గుర్తింపు పొందారు. ఇలా ఎస్ఐ స్తాయి నుండి సిఐ, డిఎస్పీ ఇలా అంచెలంచెలుగా ఎదిగిన మోహన్‌కుమార్‌కు తాజాగా అసిస్టెంట్ పోలీస్ కమీషనర్‌గా హోదా కూడా దక్కింది. ఏజెన్సీలో పుట్టి పెరిగి ఉన్నత స్తాయి పోలీస్ అధికారిగా ఆయన విధులు నిర్వహించడం మండల ప్రజలు గర్వించదగ్గ విషయం. ఈ క్రమంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు, జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు పలువురు నాయకులు, ప్రముఖులు, గ్రామస్థులు, తోటి స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




## క్రీడలతోనే మానసికోల్లాసం



***పెద్దవూర, జనవరి 29 ప్రభాతవార్త:***
క్రీడలతోనే మానసికోల్లాసమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాదం సంపత్‌కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని తుంగతుర్తి గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న యూత్ క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల స్నేహభావం పెంపోందుతుందన్నారు. ఈ కార ్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జటావత్ రవినాయక్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందారెడ్డి, పెద్దవూర మండల బిఆర్ఎస్ పార్ ్టి ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీకర్‌నాయక్, స్థానిక సర్పంచ్ మెండె సైదులు, ఉట్లపల్లి సర్పంచ్ నరేష్‌నాయక్, ఉపసర్పంచ్ వెంకట్‌రెడి ్డ, గ్రామశాఖ అధ్యక్షులు ముత్యాలు, పెద్దవూర మండల బిఆర్ఎస్ నాయకులు బాలయ్య, ఇతర వివిధ గ్రామాల క్రికెటర్లు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# పంచాయతీలలో పర్యటించిన కేంద్ర బృందం

**- క్షేత్రస్థాయిలో ఉపాధి పథకంలో సాధించిన ప్రగతి పరిశీలన- ఉన్నతి శిక్షణ శిబిరం సందర్శన**

***కామేపల్లి, జనవరి 29 ప్రభాతవార్త:***
కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామ పంచాయితీలో నిర్వహిస్తున్న ఉన్నతి శిక్షణా కార్యక్రమంను ఎన్ఎల్ఎం టీమ్ సభ్యులు ఆదివారం సందర్శించి 2018-19లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 100రోజులు పూర్తి చేసుకున్న కూలీలతో శిక్షణ పొందుతున్న సభ్యులకు





అవగాహన కల్పించారు. అదే విధంగా పాతలింగాల గ్రామ పంచాయితీలో కూడా ఎన్ఎల్ఎం బృందం సభ్యులు ఆసరా పెన్షన్ లబ్దిదారులతో మాట్లాడారు. జాబ్ కార్డు హోల్డర్‌లను కలిసి పథకం వినియోగ వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్‌లో పూర్తి అయిన పనులను, 2022-23లో జరుగుతున్న పనులను తనిఖీ చేశారు. ఆయా పనులపై సంతృప్తి చెందారు. ఎస్టీ కాలనీ కూడా సందర్శించి వెదురు తట్టలు, బుట్టల తయారీ కార్మికులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పీవీఎస్ఎన్ గుప్తా, ఎంపివో జివిఎస్, ఏపీఎం కట్టా సురేంద్రబాబు, సర్పంచ్ కిన్నెర నాగయ్య, పంచాయతీ కార్యదర్శి మోహన్, సెర్ప్ సీసీలు నలగాటి వీరయ్య, కటికోల వీరభద్రం,



స్వయం సహాయక సంఘాల మహిళలు, ఈజీఎస్ పంచాయితీ సిబ్బంది, ఉపాధి కూలీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు కొత్తలింగాల క్రాస్ రోడ్డులో శిలాఫలకం ఆవిష్కరణ

***కామేపల్లి, జనవరి 29 ప్రభాతవార్త:***
కామేపల్లి మండలం కొత్తలింగాల క్రాస్ రోడ్డులో దివంగత మంత్రి రామ్‌రెడ్డి వెంకట్‌రెడ్డి విగ్రహం వద్ద రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ముగింపు సందర్భంగా శిలాఫలకం ఆవిష్కరణ కార్యక్రమంను సోమవారం ఉదయం 10గంటలకు టిపిసిసి ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి చేతుల మీదుగా నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి ఆదివారం తెలిపారు. గ్రామ శాఖల కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మాస్టర్‌డాన్స్ అకాడమీ ప్రారంభించిన చందునాయక్

***కొండమల్లేపల్లి,29జనవరి,ప్రభాతవార్త:***
కొండమల్లేపల్లి మండలంలోని ఎస్‌వి కాంప్లెక్స్ నందు నూతన మాస్టర్‌డాన్స్ అకాడమిని ఆదివారం జనసేన పార్టీ నాయకులు చందునాయక్ ముఖ్య అతిథిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ పట్టణంలో క్రాంతి మాస్టర్ స్టూడెంట్ ఎస్‌విటి ఆధ్వర్యంలో జరిగిన స్పోర్ట్స్ అసోసియేషన్‌లో ఎన్నో ప్రోగ్రాంలలో చురుకుగా పాల్గొని మంచిపేరు తెచ్చుకున్నారని, అంచెలంచెలుగా ఎదిగి మంచి మాస్టర్‌గా నరహరి గుర్తింపు పొంది ,డాన్స్ అకాడమి ఏర్పాటుచేయడం అభినందనీయం అన్నారు. ఇలాంటి యువ మాస్టర్‌కు అందరి ఆశిస్సులు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చందునాయక్‌తోపాటు ఆప్తలిక్ డాక్టర్ రమావత్ దేవ్ నాయక్, సంతోష్, ప్రేమ్, నరేష్, శంకర్, డాన్సర్లు ,తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన యువజన కాంగ్రెస్ పోరాటంః రాజారమేష్‌యాదవ్

***హాలియా, ప్రభాతవార్త జనవరి 29:***
ఎస్.ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు అదనపు మార్కులను కలపాలని, హైకోర్టు అదేశాలను అమలు చేయాలని గతకొద్ది రోజులుగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి అద్వర్యంలో చేపట్టిన అందోళన ఫలితంగా రాష్ట్ర ప్రుతవం అదనంగా 7 మార్కులను కలుపుతూ ఉత్తర్వులను జారీ చేసిందని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్ అన్నారు. హైకోర్టు అదేశాలను అమలుపర్చకుండా జాప్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై యువజన కాంగ్రెస్ అధ్వరయంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున నిరసనలు, కలెక్టరేట్ల ముట్టడి, రహదారుల దిగ్బందం చేపట్టడం ద్వారా అరవై వేల మంది ఎస్.ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు యువజన కాంగ్రెస్ వల్ల న్యాయం జరిగిందన్నారు. రైతుల పక్షాన యువజన కాంగ్రెస్ పోరాడుతుందని పేర్కొన్నారు.

## గౌడ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శిగా సోమన్న

***ఆత్మకూర్ఎస్, జనవరి 29, ప్రభాతవార్త:***
గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శిగా నసీంపేట గ్రామానికి చెందిన దం తూరి సోమన్న ఎంపికయ్యారు. గౌడ గీత కార్మికులకు 5000 రూపాయలు ప్రతి గ్రామానికి 5 ఎకరాలు భూమిని ప్రభుత్వ కేటాయించాలన్నారు. చట్టసభల్లో 40 శాతం రిజర్వేషన్ కల్పించి గీత కార్మికుల అభివృద్ధికి ప్రభుత్వం చేయూతనివ్వాలని డిమాండ్ చేశారు. చౌగాని శ్రీనివాస్‌గౌడ్ చిత్తలూరి విజయ్‌కుమార్‌గౌడ్, వెంకటేశ్వర్లుగౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపిక పట్ల మండల అద్యక్షులు జలగం మల్లేష్, ఆ సంఘం నాయకులు బిక్షంగౌడ్, ప్రవీన్‌గౌడ్, లింగయ్యగౌడ్, జానయ్య, వెంకటనర్సు, /శ్రీను, వెంకన్నలు హర్షం వ్యక్తం చేశారు.



## అంజయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

***తిప్పర్తి,29జనవరి,ప్రభాతవార్త:***
తిప్పర్తి మండలం సైదాబాయిగూడెం గ్రామానికి చెందిన ఏషబోయిన అంజయ్య యాదవ్ అకాల మరణం చెందడంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజి జెడ్‌పిటిసి, చంద్రం ఫౌండేషన్ చైర్మన్ డా. తండు సైదులు గౌడ్ ఆదివారం మృతుడు అంజయ్య నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజుపేట ఎంపిటిసి బత్తిని మట్టయ్యగౌడ్, పల్లె శేఖర్, ఆదిమూల్ల ప్రశాంత్, గుండు సంతోష్, విజయ్ , ఏషబోయిన పరుశురాములు, ఎండి. సుభాన్, రమేష్, గ్రామ పెద్దలు ఉన్నారు.

## ఉచిత మెగా హెల్త్ క్యాంప్

***కొండమల్లేపల్లి,29జనవరి,ప్రభాతవార్త:***
కొండమల్లేపల్లి జెడ్‌పిటిసి పసునూరు సరస్వతమ్మ, బిఆర్ఎస్ కొండమల్లేపల్లి ప్రధాన కార్యదర్శి యుగందర్‌రెడ్డిల సౌజన్యంతో ఆదివారం స్థానిక మార్కెట్ యార్డ్‌నందు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, అసోసియేషన్ సభ్యులతో, తనయుడు యుగందర్‌రెడ్డితో కలిసి మెగా హెల్త్ క్యాంపును జెడ్‌పిటిసి సరస్వతమ్మ ప్రారంభించారు. అనంతరం స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌టివి మాట్లాడుతూ కొండమల్లేపల్లిలో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించడం గర్వంగా ఉందని అన్నారు. క్యాంపు నిర్వహణకు సహకరించిన ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ముందుముందు మరెన్నో కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ క్యాంపులో దాదాపు 200మందికి ఉచిత టెస్టులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఉచిత క్యాంపు నిర్వహణలో పాల్గొన్న డాక్టర్స్ నికిత, స్వప్న, మనోచరణ్, తీర్థారాణిలకు అయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్ల శ్రీధర్‌గౌడ్, కోశాధికారి కృష్ణకిషోర్, లీగల్ అడ్వైజర్ ఉమామహేష్, లింగారెడ్డి, ఎం. శ్రీనివాస్‌యాదవ్, యాదగిరి, వెంకట్‌రెడ్డి, కాశయ్య, ఏ. శ్రీనివాస్ యాదవ్, దాస్రు, తాళ్ల సురేష్, డాన్స్ మాస్టర్‌లు క్రాంతి, జగన్, రాక్ స్టార్ రమేష్, కరాటే మాస్టర్ శ్రీను, భీమ్‌సింగ్, రాము, సాయి, శివ, కృష్ణ, అంజనేయులు, కాజా, శ్రీను ,

# బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధే ధ్యేయంగా ప్రతిఒక్కరూ పనిచేయాలి

### కెసిఆర్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

వైరా, జనవరి29,ప్రభాతవార్త: బిఆర్ఎస్ అభివృద్ధి ధ్యేయంగా ప్రతి కార్యకర్త గ్రామస్థాయి నుండి పార్టీని మరింత పటిష్టం చేయాలని వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ అన్నారు. ఆదివారం వైరాలో మదన్‌లాల్ క్యాంపు కార్యాలయం నందు జరిగిన వైరా మండల రూరల్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. బానోతు మదన్‌లాల్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ కెసిఆర్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఆయన



అన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ పాలన కొనసాగుతుందని ఆయన తెలిపారు. ప్రతి కార్యకరనత కూడా పార్టీ అభివృద్ధిని గ్రామస్థాయి నుండి బూత్‌స్థాయి నుండి ముందుకు తీసుకుపోయి బిఆర్ఎస్ అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ఆవిర్భావ సభ ఖమ్మంలో విజయవంతం అయిన విషయానినన ఆయన గుర్తు చేస్తూ దేశ రాజకీయాల్లో ఒక సంక్షేమ సారధిగా ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతి రాష్ట్రంలోను, సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఉద్దేశ్యంతో బిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా ఉచిత విదునయత్ సాగునీరు అందించి భారతదేశాన్ని ఆకుపచ్చని వ్యవసాయ రంగంలో రైతన్న అగ్రగామిగా ఉంచేందుకు ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కెసిఆర్ నాయకత్వంలో పార్టీ గెలుపే ధ్యేయంగా ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సమస్యలపై గిరిజన సంఘాలు కదలి రావాలి

### -ఖమ్మంలో జరిగే మహాసభలను విజయవంతం చేయాలి

కారేపల్లి, ప్రబాతవార్త, జనవరి 20: ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనులు ఎదుర్కోంటున్న ప్రధాన సమస్యలను పరిక్షరించే క్రమంలో తమ హక్కుల సాధనకు అన్ని గిరిజన సంఘాలు పోరాటానికి సంసిద్ధం కావాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ శ్రీరాంనాయక్, ఖమ్మం జిల్లా ప్రదాన కార్యదర్శి భూకా య వీరభద్రంలు అన్నారు. సింగరేణి మండలం కారేపల్లిలో ఫిబ్రవరిలో జరిగే తెలంగాణ గిరిజన సంఘం 3వ మహాసభలను విజయవంతం చేసే క్రమంలో ఆదివారం వైఎస్ఎన్ గార్డెన్‌లో ఉసిరికాయలపల్లి సర్పంచ్ బానోతు బన్సీలాల్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ పోడు సాగు దారులు ఎన్నో సంవత్సరాలుగా హక్కులు కలి ్పంచాలని పోరాటం చేస్తున్న క్రమంలో





ప్రభుత్వం జాప్యంచేస్తుందన్నారు. పోడు సాగే జీవనాధాంంగా జీవిస్తున్న సాగుదారుల పోరాటాల పలితంగానే సర్వే జరిపారని గ్రామసభలో తీర్మానం ఆమోదించారన్నారు. కే ంద్ర రాష్ట ప్రభుత్వాలు అటవీ హక్కుల చట్టాన్ని అమలుచేయని కారణంగానే చం ద్రు గొండ వంటి సంఘటనలు జరిగాయన్నారు. అదేవిధంగా ఎన్నో ప్రధాన సమస్యలను గిరిజనులు ఎదుర్కోంటున్నారని, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేసారు. కేంద్ర ప్రబుత్వం నూతన చట్టాన్ని ఆమోదిస్తే గిరిజనులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేసారు. గిరిజనులు ఏ సంఘాల్లో పనిచేస్తున్నా ప్రధాన సమస్యల పరిష్కారానికి కలసిరావాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 3వ వారంలో జరిగే మహాసబలకు బారీ సంఖ్యలో గిరిజన సంఘం నేతలు, సభ్యులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షులు బానోతు బాలాజీ, తేజావత కృష్ణ కాంత్, అజ్మీర శోబన్‌బాబు, రాంకీనాయక్., భూక్యా లక్ష్మణ్, వజ్జా రామారావు, సర్పంచ్‌లు కురసం సత్యనారాయణ, ఎట్టి రజనీ రామారావు, వైఎస్ఆర్‌టిపి వైరా నియోజకవర్గ కో ఆర్డినేటర్ రామునాయక్, తెలంగాణ గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు బానోతు భరత్‌నాయక్, బానోతు రవి, బానోతు శ్రీను పాల్గొన్నారు.

## కౌసల్య మృతి తీరని లోటు

కామేపల్లి, జనవరి 29 ప్రభాతవార్త: అధైర్య పడొద్దు అండగా నేనున్నానంటూ పలు కుటుంబాలకు ఇల్లందు ఎమ్మెల్యే బానోతు హరిప్రియ హరిసింగ్ నాయక్ ఆదివారం అభయమిచ్చారు. కామేపల్లి మండలం మద్దులపల్లిలో మండల బీఆర్ఎస్ నేత సామ మోహన్‌రెడ్డి మాతృమూర్తి కౌసల్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కౌసల్య మృతి తీరని లోటని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు భూక్యా రమేష్‌నాయక్ మాతృమూర్తికి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పడిగ సాయమ్మ భర్త వీరస్వామికి నివాళులర్పించి ఆమె కుటుంబాన్ని ఓదార్చారు. మియాపురం



వెంకటేశ్వర్లు, వేదపాల చారి మాతృమూర్తికి నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. ముచ్చర్ల గ్రామంలో సిరిపురపు విలాస్‌రావు సతీమణి మృతి చెందగా వారి స్వగృహానికి వెళ్ళి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ధనియాకుల హన్మంతరావు, కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ తీర్దాల చిదంబరరావు, సామ కృష్ణారెడ్డి, నాగిరెడ్డి, సర్పంచ్ పులసం జయమ్మ, గ్రామ శాఖ నాయకులు మన్యం వెంకటేశ్వర్లు, నాగయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, గుంటి శ్రీనివాస్, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పక్షాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీడి పేరిట వసూలు చేస్తున్న విద్యుత్ ఛార్జీలను నిలిపివేయాలి....

### - అదనపు భారాన్ని తొలగించాలి...- విద్యుత్ కోతలను ఎత్తివేయాలి... కాంగ్రెస్ నాయకులు రాయల లక్ష్మయ్య డిమాండ్

కామేపల్లి, జనవరి 29 ప్రభాతవార్త: ఏసీడి పేరిట విద్యుత్ వినియోగదారుల నుండి బలవంతంగా వసూలు చేస్తున్న ఛార్జీలను సత్వరమే నిలిపివేసి అదనపు భారాన్ని తొలగించి ఆదుకోవాలని కామేపల్లి కాంగ్రెస్ నాయకులు, వార్డు సభ్యులు రాయల లక్ష్మయ్య ప్రభుత్వాన్ని, ట్రాన్స్‌కో అధికారులను ఆదివారం డిమాండ్ చేశారు. విద్యుత్ కోతలను సైతం తక్షణమే ఎత్తివేసి వ్యవసాయ రంగానికి ఉచితంగా విద్యుత్‌ను అందించి పంటను కాపాడి రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు. ఏసీడీ పేరిట చేస్తున్న బిల్లు వసూళ్ళ ప్రక్రియను నిలిపి వేయాలని, విద్యుత్ అధికార, అనాధికార కోతలను ఎత్తివేయాలని, బ్యాంకు రుణాలను కూడా మాఫీ చేసి రైతులను ఆదుకోవాలన ్నారు. లేనియెడల ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఏసీడీ చార్జీలను చెల్లించలేక వినియోగదారులు గగ్గోలు చెందుతున్నారని,



విద్యుత్ కోతలతో పంటలకు నీటినందించ కపోవడంతో అవి దెబ్బతింటుండటంతో రైతులు నానావస్థలు పడుతున్నారని వాపోయారు.




## రాగూర్‌లో దూరవిద్యా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కోఆర్డినేటర్



వైరా, జనవరి29,ప్రభాతవార్త: రాగూర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహిసునతన్న తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ద్వారా ఓపెన్ ఇంటర్ తరగతులను ఆదివారం జిల్లా కోఆర్డినేటర్ మద్దినేని పాపారావు సందర్శించారు. కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ మద్దినేని పారావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువు మధ్యలో మానేసిన వారి కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా చదువు కొనసాగించేందుకు ఈ అవకాశం కల్పించిందన్నారు. ప్రతిఒక్కరూ తప్పనిసరిగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థులు తప్పనిసరిగా తరగతు లకు హాజరు కావాలని కోరారు. విద్యా సంవత్సరంలో 87% ఫలితా లు సాధించినందుకు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం విద్యార్థు లకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణారావు, అధ్యాపకులు ఎన్.లింగారావు, ముకుందరావు, నాగలక్ష్మి పాల్గొన్నారు.

## కోటయ్యకు నివాళి అర్పించిన మదన్‌లాల్



వైరా, జనవరి29,ప్రభాతవార్త: వైరా మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో శ్రీరాముల కోటయ్య మరణించిన విషయం తెలుసుకున్న వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ అక్కడికి వెళ్లి శ్రీరాముల కోటయ్యకి నివాళి అర్పించారు. అనంతరం శ్రీరాముల కోటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడకండి అండగా ఉంటామని అన్నారు.

## రైతు వేదికలను సద్వినియోగం చేసుకోవాలి

కారేపల్లి, ప్రబాతవార్త, జనవరి 20: మండలంలో నూతనంగా ఏర్పాటుచేసిన రైతువేదికల ద్వారా మండల వ్యవసాయ సిబ్బంది రైతులకు ఇస్తున్న సలహాలు, సూచనలను వినియోగించుకునే క్రమంలో రైతులు రైతువేదికలను సద్వినియోగం చేసుకోవాలని మండల రైతుబందు కన్వీనర్ గుగులోతు శ్రీనునాయక్ అన్నారు. ఖరీప్ సీజన్‌లో రైతులకు ఇబ్బందులు కలగకుండా దాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా ధాన ్యం సేకరించినట్లు చెప్పారు.



రైతులకు అందుబాటులో పంచాయతీ దా ్వరా ఎరువులను విక్రయిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలను అమలుచేస్తుందని తెలిపారు. పిఎం కిసాన్‌యోజన కింద కెవైసి పూర్తి కాని రైతులు మండల వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలన్నారు. ప్రతి రోజు రైతువేదికల వద్దకు మండల వ్యవసాయసిబ్బంది హాజరవుతున్నారని పంటలకు సంబందించి ఏవైనా సలహాలు, సూచనలు కావాలంటే సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా బీఆర్ఎస్




### మృతుని కుటుంబానికి ప్రమాద భీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే

సత్తుపల్లి, జనవరి 29, ప్రభాతవార్త: రాష్ట్రంలో బీఆర్ఎస్ కార్యకర్తలకు, సభ్యులకు అండగా నిలుచే విధంగా సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ ప్రమాద భీమా సౌకర్యం కల్పించారని సత్తుపల్లి శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. సత్తుపల్లి మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామానికి చెందిన ఎచ్చు వెంకటేశ్వరరావు ప్రమాద వశాత్తు చెరువులో పడి మృతి చెందగా, మృతుడు బీఆర్ఎస్ పార్టీలో సభ్యత్వం పొంది వుండటంతో పార్టీ నుంచి మంజూరైన రూ. 2 లక్షల ప్రమాద భీమా చెక్కును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే సండ్ర మృతుడు భార్య జయమ్మకు అందజేసి భరోసా కల్పించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ సభ్యత్వం తీసుకున్న ప్రతి సభ్యుడి కుటుంబానికి నేనున్నానంటూ సీఎం కేసీఆర్ ఆ కుటుంబాలకు బరోసాగా నిలిచి ఆ కుటుంబాలకు ఆర్థిక సాయం అందించేందుకు శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ సహాయం వల్ల ఆ కుటుంబాలకు ఎంతో కొంత ఆర్థిక సాయం అందుదన్నారు. అంతే కాకుండా ఇలాంటి పథకాలు కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే అమలు కావడం ప్రజల అదృష్టమన్నారు. దీంతో పాటు రైతు భీమా పథకం రైతుల కుటుంబాలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. ప్రతి పథకాన్ని ప్రజల ముంగిట్లోకి తీసుకెళ్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని కొనియాడారు. బీఆర్ఎస్ బలోపేతంకోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ ఎస్. హరికృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్‌రావు, జెడ్పీటీసీ కూసంపూడి రామారావు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, మట్టా ప్రసాద్, గ్రామ ఉప సర్పంచ్ ఎగోటి పెద్దిరాజు, కంచర్ల నాగయ్య, గ్రామశాఖ అధ్యక్షులు దేవరపల్లి సత్యనారాయణ, పరిమి వెంకటేశ్వరరావు, తదితరులున్నారు.

### ఆదాం మృతి పట్ల పలువురు సంతాపం

తల్లాడ, జనవరి 29, ప్రభాతవార్త



మండల పరిధిలోని పాత మిట్టపల్లి గ్రామానికి చెందిన గుత్తికొండ ఆదాం (35) అనారోగ్యంతో బాధ పడుతూ శనివారం రాత్రి మృతిచెందారు. మరణ వార్త తెలుసుకున్న మార్పు స్వచ్చంద సంస్థ అధ్యక్షురాలు గుడి మెట్ల రజిత ఆదివారం పాత మిట్టపల్లిలో గుత్తికొండ ఆదాం పార్థీవదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి గుడిమెట్ల మోహనరావు, సభ్యులు బూర్గు లాలయ్య, గుత్తికొండ నిర్మల, గుత్తికొండ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు ఏసీపీ వెంకటేష్ బదిలీ



**-జిల్లాలోనే క్రైమ్ కంట్రోల్‌లో కల్లూరు డివిజన్ ఫస్ట్ -వానరుల కోసం వివిధ పండ్ల రకాల చెట్లు నాటిన ఏసీపీ**

సత్తుపల్లి, జనవరి 29, ప్రభాతవార్త: కల్లూరు ఏసీపీగా విధులు నిర్వహించిన ఎన్. వెంకటేష్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచకు డీజీపీ అంజని కుమార్ బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. కల్లూరు ఏసీపీగా మూడు సంవత్సరాల 10 నెలల పాటు విధులు నిర్వహించి డివిజన్‌లోని మంచి అధికారిగా, అటు రాజకీయ మరియు అన్ని వర్గాలకు చెందిన ప్రజలు, పాత్రికేయులతో మంచి తత్సంబంధాలు కొనసాగిస్తూ ఫ్రెండ్లీ పోలీస్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ డివిజన్‌లోనే మంచి అధికారిగా పేరు పొందారు. డివిజన్ స్థాయి అధికారి పోస్టు రెండేళ్ల కాలపరిమితి అయినప్పటికీ ఈయన శాంతి భద్రతలు నివారించడంతో పాటు నేర ప్రవృత్తిని నివారించడంలో జిల్లాలోని కల్లూరు డివిజన్ ముందజలో ఉండే విధంగా ఏసీపీ ఎన్. వెంకటేష్ కృషి చేశారు. దినదినాభివృద్ధి జరుగుతున్న సత్తుపల్లి పట్టణంలో దొంగతనాలు నివారించేందుకు గాను అపార్ట్‌మెంట్‌లలో, మరియు ప్రధాన రహదారులలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి దొంగతనాలు మరియు రోడ్డు ప్రమాదాలు



నివారించడానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. డివిజన్‌లో డ్రగ్స్ మరియు ఎస్టీ, ఎస్సీ కేసులు, వివిధ రకాల నేరాలకు సంబంధించిన కేసులు ఏమీ లేకుండా అన్ని వర్గాల ప్రజలకు తనదైన శైలిలో న్యాయం అందించడంలో డివిజన్‌లో ఓ పెద్దన్న ఏసీపీ వ్యవహరించారని పలు వర్గాలకు చెందిన ప్రజలు చెప్పుకుంటున్నారు. ఖమ్మం జిల్లాలో గతంలో కంటే నేడు నేర నియంత్రణ చేయడంలో కల్లూరు డివిజన్ మొదటి స్థానంలో ఏసీపీ ఉంచారు. క రోనా మూడు పర్యాయాలు వచ్చిన కష్ట కాలంలో సైతం కల్లూరు డివిజన్‌లో ప్రజల ప్రాణాలను పరిరక్షించడంలో నాడు రేయింబవళ్లు కష్టపడుతూ తనతో పాటు తన సిబ్బందిని కూడా విధులు నిర్వహించే విధంగా ఆయన కృషి చేశారు.

**వానరుల కోసం 2 ఎకరాలలో పండ్ల మొక్కలు ఏర్పాటు :**

పోలీస్ అధికారిగా ప్రజలకు సేవలందించడమే కాకుండా మూగ జీవాలైన (వానరులు) కోతుల కోసం తన క్యాటర్స్‌లలో ఖాళీగా ఉన్న స్థలంలో పండ్ల మొక్కలై జామ,సపోట , మామిడి, నేరేడు, ఉసిరి, అరటి, కొబ్బరి వివిధ రకాలైన పండ్ల చెట్లను నాటి వానరుల ప్రేమికుడిగా ఏసీపీ వెంకటేష్ పేరు గడించారు. కరోనా కష్ట సమయాల్లో సైతం మండల సరిహద్దయిన నీలాద్రీశ్వర స్వామి ఆలయ సమీపంలో కోతులకు తీరిక దొరికిన సమయంలో వివిధ రకాల పండ్లు, అన్నం పెట్టి వాటి ఆకలి తీరుస్తూ ఉండేవారు. అదే స్ఫూర్తితో తన కార్యాలయ సమీపంలో ఖాళీగా ఉన్న రెండెకరాల స్థలంలో కూడా శాశ్వతంగా కోతులకు పండ్లను ఆహారంగా అందించే విధంగా మొక్కలు వేశారు. తాను విధులు నిర్వహించిన ఈ ప్రాంతంలో మూగ జీవాల కోసం శాశ్వతంగా ఈ పనులు చేసినందుకు ఎంతో తృప్తిగా ఉందని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

### హాథ్ సే హాథ్ జోడో అభియాన్ గోడపత్రిక ఆవిష్కరణ



తల్లాడ, జనవరి 29, ప్రభాతవార్త: మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ నాయకులు అడపా అనీల్ చౌదరి అధ్యక్షతన ఫిబ్రవరి 6వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమయ్యే హాథ్ సే హాథ్ జోడో అభియాన్ అనే గడప గడపకు కార్యక్రమ గోడపత్రికను ఆదివారం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ ఆవిష్కరించారు. పాదయాత్రలో సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలంతా పాల్గొని జయప్రదం చేయాలని మానవతారాయ్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు అడపా అనీల్ చౌదరి, తల్లాడ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లా ఆదినారాయణ యాదవ్, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి భూక్య శివకుమార్ నాయక్, సత్తుపల్లి మాజీ ఎంపిటిసి ఐ. కృష్ణ, కొమ్మెపల్లి వార్డు మెంబర్ బాజి, కిన్నెర శ్రీనివాస్, శ్రీకాంత్, భరత్‌బాబు, తెళ్ళపుట్ట లక్ష్మణరావు, తెళ్ళపుట్ట పుల్లారావు, నీళ్ళ సాగర్, విలాసాగరం వీరభద్రం, తోట శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# డా. మట్టాను ఫోన్ ద్వారా పరామర్శించిన మాజీ మంత్రి తుమ్మల

సత్తుపల్లి, జనవరి 29, ప్రభాతవార్త: ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు, సత్తుపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డా. మట్టా దయానంద్ అస్వస్థతకు గురై హైదరాబాదులోని కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు దయానంద్ సతీమణి డా. రా గ మ యి కి ఆదివారం ఫోన్ చేసి ఆయన ఆరోగ్య



పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి తుమ్మల ధైర్యం చెప్పారు. అలాగే సత్తుపల్లి నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి నంబూరి రామలింగేశ్వరరావు మరియు సత్తుపల్లి వార్డు కౌన్సిలర్ గ్రాండ్ మౌలాలీ ఆదివారం హాస్పిటల్‌కు వెళ్లి డా. దయానంద్‌ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి ఆయన సతీమని డా. రాగమయిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకొని ఆరోగ్యవంతులుగా సత్తుపల్లికి తిరిగి రావాలని కోరారు.

### ఉత్తమ అధికారులకు ఘన సన్మానం



పెనుబల్లి, జనవరి 29, ప్రభాతవార్త: ఖమ్మం జిల్లా నుంచి ఉత్తమ డీఆర్‌ఓగా అవార్డు పొందిన ఎంఆర్‌పి రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి ఉత్తమ సర్వేయర్‌గా అవార్డు పొందిన ధర్మరాజు, రామచంద్రాపురం బీట్ ఆఫీసర్‌గా భరత్‌లను ఆదివారం మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామపంచాయితీలో ఉమ్మడి ఖమ్మం జిల్లా యువసేన ప్రధాన కార్యదర్శి కరీముల్లా చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మట్ల కుమారి, ఏరుగట్ల పాఠశాల హెచ్ఎం సత్యనారాయణరెడ్డి, రామచంద్రాపురం గ్రామ పాఠశాల హెచ్ఎం రంగబాబు, ఏరుగట్ల మాజీ ఎంపిటిసి పద్దం కృష్ణకుమారి, భద్రారెడ్డి, గురువులు జనార్ధన్‌రెడ్డి, మంగయ్య, గ్రామ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

### బిషప్ రెవ.డా. పద్మారావును సన్మానించిన ఎమ్మెల్యే

సత్తుపల్లి, జనవరి 29, ప్రభాతవార్త: సీఎస్ఐ చర్చల పర్యవేక్షణ కోసం దోర్నకల డైయోసి బిషఫ్ ఆర్టి రెవ. డా. పద్మారావు సత్తుపల్లిలోని సీఎస్ఐ చర్చిల పర్యవేక్షణ కోసం ఆదివారం విచ్చేయడం జరిగింది. బీఆర్‌టియు మండల అధ్యక్షులు వేము రత్నాకర్ స్వగృహం వద్ద బిషప్ రెవ. పద్మారావును ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. వారితో పాటు వచ్చినటువంటి జ్యోతి స్త్రీల మైత్రి నాయకురాలు లింగాల జ్యోతి మోహన్‌రావు, తదితరులను కలిసి ఈ సందర్భంగా వారితో మాట్లాడారు. ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ ఎస్. హరికృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, బీఆర్ఎస్ నాయకులు



దొడ్డా శంకర్‌రావు, పాలకుర్తి రాజు, సీఎస్ఐ చర్చి పాస్టర్లు కె. జాన్, బాబు, వి. దాసు, తదితరులున్నారు.

## నిఖిల్‌కు ప్రముఖుల నివాళి

*తిరుమలాయపాలెం,జనవరి 29, (ప్రభాతవార్త) :*

బెంగుళూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సోదరుడు తాతా విశ్వేశ్వరరావు, నాగమణి దంపతుల కుమారుడు తాతా నిఖిల్ మృతి చెందిన విషయం విధితమే కాగా ఆదివారం పిండిప్రోలు గ్రామంలో జరిగిన నిఖిల్ దశదిన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు హాజరై ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సత్తుపల్లిట,వైరా, ఇల్లందు, శేర్లింగంపల్లి, మునుగోడు శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య, రాములు నాయక్, బానోత్ హరిప్రియ, అరికపూడి గాంధీ, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, డీసీసీబీ డైరెక్టర్లు చావా వేణ/గోపాలకృష్ణ, ఇంటూరి శేఖర్, కొండబాల కోటేశ్వరరావు, స్థానిక ఎంపీపీ బోడా మంగీలాల్ నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న, వైస్ ఎంపీపీ బుద్ద వంశీకృష్ణ, రైతుబంధు కన్వీనర్ చావా శివరామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్, మద్దినేని శ్రీనివాస్‌రెడ్డి, సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఆవునూరి మధు, జిల్లా కార్యదర్శి మండల రాజేంద్రప్రసాద్, మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.






## 31న ధర్నాను జయప్రదం చేయండి



*నేలకొండపల్లి, జనవరి 29 (ప్రభాతవార్త):*

విద్యుత్ వినియోగదారుల పై ప్రభుత్వం అక్రమంగా మోపుతున్న ఏసిడి చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 31వ తేదీన విద్యుత్‌శాఖ కార్యాలయాల ముందు చేపట్టనున్న ధర్నా ఆందోళనను జయప్రదం చేయాలని సిపిఐఎంఎల్ ప్రజాపంధా పాలేరు డివిజన్ కార్యదర్శి సివై పుల్లయ్య పిలుపు నిచ్చారు. ఆదివారం నేలకొండపల్లి నందు సిపిఐఎంఎల్ ప్రజాపంధా ఆధ్వర్యంలో కూసుమంచి, ముదిగొండ మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సివై పుల్లయ్య మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారుల పై ప్రభుత్వం ఏసిడి చార్జీల పేరిట అధిక భారం మోపడం అన్యాయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ ప్రజాపంధా నాయకులు పగిడికత్తుల రామదాసు, పగిడికత్తుల వెంకటేశ్వర్లు, పగిడికత్తుల నాగేశ్వరరావు, చిర్రా భిక్షం, దామళ్ళ రామదాసు, రాయబారపు యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో బయటపడ్డ వర్గవిభేదాలు

*తిరుమలగిరి జనవరి 29 (ప్రభాతవార్త)*

తుంగతుర్తి నియోజకవర్గంలోని కాంగ్రెస్‌పార్టీలోని వర్గవిభేదాలు ఆదివారం బయటపడ్డాయి. తిరుమలగిరి మండలంలోని ఒక తోట సమీపంలో అద్దంకి దయాకర్ వర్గీయులు తుంగతుర్తి నియోజకవర్గంలోని ముఖ్య కార్యకర్తల సమావేశం 200మందితో ఏర్పాటు చేశారు. తిరుమలగిరి కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో



దామోదర్‌రెడ్డి వర్గీయులు ఎన్నికలు వస్తున్నాయనే వచ్చే నాయకులు అద్దంకి దయాకర్ వర్గీయులు ఇక్కడ సమావేశం పెట్టకూడదని అడ్డుకున్నారు. 200మంది కార్యకర్తల కోసం ఏర్పాటు చేసిన టెంట్, భోజనాలను అన్నింటిని తొలగించడంతో చేసేదేమీలేక అద్దంకి దయాకర్ వర్గీయులు అన్ని



సర్దుకొని వెనుదిరిగి వెళ్లిపోయారు. నాగారం మండలం ఫణిగిరి శివారులో చెట్ల కింద వండిన భోజనాలను వచ్చిన కార్యకర్తలు తినేసి వెళ్లిపోయారు. అద్దంకి దయాకర్ ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీలో ఇరువర్గాల మధ్య ఉన్న వర్గ విభేదాలు బయట పడ్డాయి. ఈ సందర్భంగా అద్దంకి దయాకర్ వర్గీయులు విలేకరులతో మాట్లాడుతూ తుంగతుర్తి నియోజక వర్గంలోని కార్యకర్తలతో మాట్లాడుకుందామన్నా దామోదర్‌రెడ్డి వర్గీయులు ఈ ప్రాంతంలోకి ఎవరినీ రానీయకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఇదేకాకుండా గతంలో ఎన్నిసార్లు వచ్చినా ఇదే సమస్య ఎదురవుతుందని నేడు మాత్రం పార్టీలో ఉన్న వర్గ విభేదాలు బయటపడ్డాయని వారు ఆరోపించారు. ఈ సమావేశంలో అద్దంకి దయాకర్ వర్గీయులు ఎండి.నవాబ్, లావుడ్య నరేష్, చిరంజీవి, సతీష్, అఖిల్, బిక్కు, శ్రీను, యాదగిరి, యాకస్వామి,లింగయ్య, వీరయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు సమాచారంతో పోలీస్ బందోబస్త్...

తిరుమలగిరి మండలకేంద్రంలో అద్దంకి దయాకర్ వర్గీయులు సమావేశం ఏర్పాటు చేస్తుండటంతో దామోదర్‌రెడ్డి వర్గీయులు గొడవ



చేస్తారనే ముందస్తు సమాచారంతో పోలీస్‌వారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులను మోహరించారు. కార్యకర్తలు ఒకరికొకరు ఎలాంటి గొడవలు చేయకపోవడంతో ఎలాంటి సమస్యలకు దారితీయకుండా ముగిసింది.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం



*నేలకొండపల్లి, జనవరి 29 (ప్రభాతవార్త):*

ఖమ్మం నగరంకు చెందిన లోటస్ సూపర్ స్పెషాల్టీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం గువ్వలగూడెం గ్రామం లోని శాఖమూరి వెంకటనారాయణ స్మారక విజ్ఞాన కేంద్రం నందు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం సంపూర్ణంగా విజయవంతమైంది. తొలుత ఈ ఉచిత వైద్య శిబిరంను గ్రామంకు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఈశ్వరప్రగడ రంగారావు ప్రారంభించారు. ఈ శిబిరంలో లోటస్ సూపర్ స్పెషాల్టీ హాస్పిటల్ న్యూరో ఫిజీషియన్ ఎండి డాక్టర్ రణధీర్ నేతృత్వంలో వైద్య సిబ్బంది రోగులకు వివిధ రకాల వైద్య పరీక్షలు చేసారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు 300 మంది రోగులకు పలు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేసారు. రోగులకు వైద్యులు పలు సూచనలు చేసారు. దాదాపు మూడు లక్షలు విలువైన మందులను రోగులకు ఉచితంగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, గువ్వలగూడెం గ్రామ సర్పంచ్ వంగూరి వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు లిక్కి వీరబాబు, వంగూరి ఉపేందర్, పాలడుగు రామయ్య, షేక్.ఇబ్రహీం, షేక్.చాంద్‌మియా, వంగూరి నాగన్న, వంగూరి నాగరాజు, కోడూరి వీరబాబు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శతఘటాభిషేకం

*చౌటుప్పల్, జనవరి 28 (ప్రభాతవార్త)*

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ శివభక్త మార్కండేయ స్వామి ఆలయ 37వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, మహిళలతో శతఘటాభిషేక మహోత్సవ వేడుకలను కన్నుల పండుగా నిర్వహించారు. అనంతరం శ్రీశ్రీశ్రీ భద్రావతీదేవి బావనాఋషి ఉత్సవ విగ్రహాలను పట్టణ పురవీధుల గుండా రథోత్సవం నిర్వహించారు. వందల సంఖ్యలో మహిళలు ప్రత్యేకంగా అలంకరించిన కలశాలతో స్థానిక రామాలయం నుంచి తీసుకువచ్చిన మంచినీటితో శతఘటాభిషేకం నిర్వహించారు. అనంతరం రాత్రి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై ప్రతిష్టింపజేసి పట్టణ



పురవీధుల గుండా రథోత్సవం నిర్వహించారు. వేడుకల్లో మార్కండేయ స్వామి ఆలయ అధ్యక్షులు గోశిక నర్సింహ, ప్రధాన కార్యదర్శి గోశిక బావనారుషి, ఉపాధ్యక్షులు గంజి వెంకటేశం, బడుగు సుజాత నర్సింహ, వనం హరికృష్ణ, సుంచు రాజు, గోశిక పూర్ణచందర్, రుద్ర యాదగిరి, పాపని రామకృష్ణ, నోముల లత రఘునాథ్, మాజీ ఎంపిపి చిక్కా నర్సింహ, మాజీ మార్కెట్ చైర్మన్ బడుగు లక్ష్మయ్య, బడుగు బలరాములు, గోశిక అంజయ్య, బడుగు శ్రీరాములు, గోశిక విరలేశ్వర్, గుర్రం వెంకటేశం, వనం ధనుంజయ్య, గుర్రం పాండురంగం, బడుగు బలరాములు, గోశిక స్వామి, వనం ధనుంజయ్య, తిరందాసు రామలింగం, గోశిక కరుణాకర్, గోశిక సుమతి, గోశిక రవి, బాలరాజు, జయప్రకాష్, గోశిక వినయ్‌కుమార్, గోశిక బాలనర్సింహ, భాస్కర్, భజన మండలి గౌరవ అధ్యక్షులు గోశిక భిక్షపతి, గజం మారయ్య, పోలోజు రాజు, బడుగు సావిత్రి, దోర్నాల శంకరయ్య, పోలోజు వెంకటాచారి, కాసోజు గిరిధర్‌చారి, పులిపాటి పుష్ప, కోణం వినోద, గోశిక బాలనర్సింహ, బడుగు జయప్రకాష్, బడుగు వెంకటేశ్వర్లు, గోశిక క్రిష్ణ తదితరులున్నారు.

## మోడీ సంక్షేమ పథకాలు ఆదర్శనీయం

*చౌటుప్పల్, జనవరి 29 (ప్రభాతవార్త)*

దేశంలో ప్రధాని మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేడు ప్రపంచ దేశాలకు ఆదర్శనీయంగా నిలుస్తున్నాయని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా॥గొంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ ఆదివారం నిర్వహించిన మన్‌కీబాత్ కార్యక్రమాన్ని ధర్మోజిగూడెంలోని హోటల్‌లో గ్రామ ప్రజలతో కలిసి ఆయన టీవీలో వీక్షించారు. లింగోజిగూడెంలో రామనగోని శంకరయ్య ఆధ్వర్యంలో ప్రజలు, బిజెపి నాయకులు మన్‌కీబాత్‌ను వీక్షించారు. అనంతరం మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజలు ఇక నుంచి ప్రతి మాసం చివరి ఆదివారం ఒక రామాలయంగా, ఒక మహా భారతంగా చూసుకునే అలవాటు చేసుకోవాలన్నారు.

## శివ స్వాములకు అన్నదానం

*చౌటుప్పల్, జనవరి 29 (ప్రభాతవార్త)*

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీశ్రీశ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయ ప్రాంగణంలోని శివదీక్షా సన్నిదానంలో శివ దీక్షా స్వాములకు ఊదరి యాదయ్య-విజయ దంపతులు అన్నదానం చేశారు. శివ దీక్షా వరులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన పోషకులను శివ స్వాములు ఆశీర్వదించారు. కార్యక్రమంలో గురుస్వాములు ఆదిమూలం శంకర్, జూలు శంకరయ్య, కుక్కల నర్సింహ, బీమగోని శ్రీరాములు, దోటి రమేష్, కొయ్యడ కృష్ణ, వెంకటరమణ, వీరమల్ల దాసు, పాల్గొన్నారు.



# ఇండియన్ రెడ్‌క్రాస్ సేవలు అభినందనీయం : ఏఎస్పీ

**-ఐఆర్‌సీఎస్ సభ్యుల ప్రతిభకు అరుదైన గుర్తింపు**

**-క్షయ, తలసేమియా వ్యాధి గ్రస్తులకు రగ్గులు పంపిణీ**







భద్రాచలం, ప్రభాతవార్త : ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం క్షయవ్యాధి, తలసేమియా రక్తహీనతతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులు 75 మందికి రాష్ట్ర శాఖ సహకారంతో రగ్గులను పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర గవర్నర్ మరియు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షురాలు తమిళసై సౌందరరాజన్ ఇటీవల భద్రాద్రి జిల్లాలో ఐఆర్‌సీఎస్ అందించిన సేవలను గుర్తించి స్వర్ణ పతకాలతో కమిటీ సభ్యులను సన్మానించి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ (ఐఆర్‌సీఎస్) సమర్థవంతంగా బ్లడ్‌బ్యాంకు, రక్తహీనత, క్షయ, తలసేమియా, సికిల్‌సెల్‌ఎనిమియా వ్యాధుల నివారణ కోసం, వ్యాధి గ్రస్తులకు ఎనలేని సేవ చేస్తున్నందుకు జిల్లా వ్యాప్తంగా సహాయ సహకారాలు అందిస్తూ ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్నవారందరికి కూడా ప్రశంసాపత్రాలు, పతకాలు బహూకరించారు. అయితే అప్పటి నుండి జిల్లా ఐఆర్‌సీఎస్ సంస్థ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాల్లో నిమగ్నమై ఉండడం వలన ఆదివారం నాడు సభ్యులందరికి ఒక ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి ఐఆర్‌సీఎస్‌లో వారి యొక్క సేవలను కొనియాడుతూ రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా కో.ఆర్డినేటర్ చేతులమీదుగా ఈ పతకాలను, ప్రశంసాపత్రాలను అందిస్తూ వారి సేవల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్, రాష్ట్ర శాఖ మేనేజింగ్ కమిటీ మెంబర్ ఈ.వి. శ్రీనివాసరావు, మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాంనాయక్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కో.ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు వై.సూర్యనారాయణలు మాట్లాడుతూ .. భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపుకలెక్టర్ కే.వెంకటేశ్వర్లు, స్థానికంగా ఏఎస్పీ రోహిత్‌రాజ్ సహకారంతో గిరిజన ప్రాంత అభివృద్ధికి వైద్యసేవలను, విస్తృతపరచుటకు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఏఎస్పీ రోహిత్‌రాజ్ సేవా అవార్డు అందజేస్తూ ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థసేవలు అభినందనీయమని అన్నారు. ఈ.వి. శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఈ అవార్డు ద్వారా అదనపు సేవలను అందించాల్సిందిగా కోరారు. మాజీ ఎంపీ సీతారాంనాయక్ మాట్లాడుతూ బ్లడ్ బ్యాంకుసేవలను అభినందించారు. రేర్ బ్లడ్ గ్రూప్స్‌తో కూడిన రక్తం బ్లడ్‌బ్యాంకులో ఏర్పాటుచేయాలని అన్నారు.

అనంతరం బ్లడ్ బ్యాంకు నిర్మాణం కొరకు ఎంపీ ఫండ్స్ రూ.20లక్షల విలువ గల సామాగ్రిని అందించిన మాజీ ఎంపీ సీతారాంనాయక్‌కు గోల్డ్‌మెడల్, రూ.40లక్షల విలువ గల సామాగ్రిని అందజేసిన బ్లడ్ బ్యాంకు నిర్మాణంలో తోడ్పడిన ఐటీసీ పేపర్‌బోర్ సారపాక మాజీ యూనిట్‌హెడ్ సిద్ధార్థమహంతి, భద్రాచలం పేపర్ బోర్డ్ మహిళా సమితి వారికి గోల్డ్‌మెడల్‌తో పాటు సేవా అవార్డులను, రూ.15లక్షలతో బ్లడ్‌బ్యాంకు నిర్మాణంలో సామాగ్రి అందజేసిన జీ.వీ.వీ.సుదర్శన్‌రావుకు గోల్డ్‌మెడల్, కార్యక్రమాలు రూపొందించి డా.ఎస్.ఎల్.కాంతారావు, వై.సూర్య నారాయణ, జి.రాజారెడ్డి, టి.సిద్ధులకు గోల్డ్‌మెడల్‌ను అందజేశారు. అదేవిధంగా పి.దేశప్ప, డాక్టర్ వై.భానుప్రసాద్, జీ.సుధాకర్‌రావు, చాలాలక్ష్మీనారాయణలకు సిల్వర్ మెడల్స్‌ను అందజేశారు. అదేవిధంగా సేవలు అందించిన పాకాల దుర్గాప్రసాద్,డాక్టర్ విజయభారతి, ఎన్.ఎన్.వి.రామారావు, కే.అబ్రహం, హరిశ్చంద్రనాయక్, హెచ్‌ఆర్ డిపార్టుమెంట్ చెంగల్‌రావు, జాన్‌పాషా,బి.వెంకటరెడ్డి, డాక్టర్ పి.పుల్లయ్య, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ శ్రీనివాసరావు, భూపతిరావు, జీ.వెంకటాచారి, రవి, బాబు, బ్రహ్మారెడ్డి, శ్రీనివాస్, కామేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# మతతత్వ విధానాన్ని అడ్డుకోవాలి

**భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశం మనది**

**రాజ్యాంగాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలి**

**ద్రోహంలో బీఆర్‌ఎస్‌తో పొత్తు పోతే... పోరాటం పోరాటమే**

**విలేకరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**

ఖమ్మం, జనవరి 29, ప్రభాతవార్త : దేశంలో మతతత్వం విధానం రోజురోజుకు పెరిగిపోతుందని, అటువంటి విధానాన్ని అడ్డుకోవాల్సిన అవసరం ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఆదివారం పేర్కొన్నారు. విభిన్న సంస్కృతులు సాంప్రదాయాలు కలిగిన మన దేశంలో మతపరమైన విధానాలను బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ వంటివి ప్రజలలో రెచ్చగొట్టే ధోరణి అవలంబిస్తూ ఉన్నాయని ఆరోపించారు. లౌకిక ప్రజాస్వామ్యం కలిగిన ఈ దేశంలో రాజ్యాంగాన్ని పటిష్టంగా అమలు చేయాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రపంచ దేశాల్లో ఉన్న రాజ్యాంగాలను పరిశీలించి కోడీకరించి భారత రాజ్యాంగాన్ని డా॥ బీఆర్ అంబేద్కర్ రూపొందించారని, అటువంటి మహనుభావుడు రూపొందించిన రాజ్యాంగాన్ని మరింత అమలు చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంపన్నులకే కొమ్ముకాసే విధంగా ఉందని ఆదాని, అంబానీ వంటి వారికిన పెంచి పోసించేందుకు రూ. లక్షల కోట్లు దారా దత్తం చేస్తున్నారని విమర్శించారు. నరేంద్రమోదీపై రూపొందించిన డాక్యుమెంటరీని ఎందుకు నిలుపుదల చేయాల్సి వచ్చిందో ప్రజలకు సమాచారం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణాలో కేసీఆర్ ప్రభుత్వంతో తమ పార్టీ సానుకూల ధోరణిగా ఉందని, అయినా కూడా పొత్తులు పొత్తులే పోరాటం... పోరాటమేనని పేర్కొన్నారు. విధానపరమైన అంశాలలో కఠినంగా ఉంటామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా నాయకులు ఎస్‌కె మౌలానా తదితరులు పాల్గొన్నారు.




# బలమైన కార్మికోద్యమాలు నిర్మిద్దాం

**- సింగరేణి కాంట్రాక్టు కార్మిక హక్కులపై పోరాడుదాం**

**- ఇఫ్టూ ఆలిండియా కార్యదర్శి ప్రదీప్**

కొత్తగూడెం, జనవరి 29 - ప్రభాతవార్త: సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ 7వ రాష్ట్ర మహాసభలు జిల్లా కేంద్రంలోని ఉర్దూఘర్‌లో జరిగింది. రాష్ట్ర మహాసభలకు, సింగరేణి వ్యాప్తంగా 11 డివిజన్లకు చెందిన కాంట్రాక్టు కార్మికులు వచ్చారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులను ఉద్దేశించి భారత కార్మిక సంఘాల సమాఖ్య ఇఫ్టూ జాతీయ ప్రధాన కార్యదర్శి బి.ప్రదీప్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... ఒకనాడు దేశ బొగ్గు పరిశ్రమ జాతీయ పరిశ్రమగా ఉండేది, ఈ రోజు దేశ ప్రయోజనాలను కార్పోరేట్లకు తాకట్టు పెడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్నటువంటి అనేక హక్కులను, సౌకర్యాలను, నాలుగు లేబర్ కోడ్‌లను కార్పోరేట్లకు అనుకూలంగా తేవడం సరికాదని అన్నారు. గత పోరాట అనుభవాలను సమీక్షించుకొని భవిష్యత్ పోరాటాలను రూపొందించుకోవాలని, తగు నాయకత్వాన్ని ఎంపిక చేసుకొని ముందుకు కదలాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు అమరవీరుల జెండాను రాష్ట్ర అధ్యక్షుడు బ్రహ్మానందం ఎగురవేయగా, అమరసంతాపాన్ని రాష్ట్ర కార్యదర్శి వెంకన్న ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో కందగట్ల సురేందర్, గౌని నాగేశ్వరావు, మోత్కూరి మల్లికార్జున్, అశోక్, మొగిలి యాదగిరి, మల్లేష్, కోటిలింగం, అంజయ్య, శోభ, బుచ్చమ్మ పాల్గొన్నారు.

# గులాబీ సైనికులను గుండెల్లో పెట్టుకుంటా

**-అన్ని రకాలుగా అండగా ఉంటా**

**-మణుగూరు పట్టణం బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రభుత్వ విప్ రేగా**

**-ప్రభుత్వ విప్ రేగా సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన 600 కుటుంబాలు**





మణుగూరు, ప్రభాతవార్త, జనవరి29 : ప్రతి గులాబి సైనికుడిని గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటానని, రాష్ట్రంలో, దేశంలో సీఎం కేసీఆర్‌తోనే నిరుపేద కుటుంబాల్లో వెలుగులు అని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు పట్టణంలోని శేషగిరినగర్ నందు బీఆర్‌ఎస్ పార్టీ నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తకు అండగా ఉంటానని కష్టపడే వారికి అన్ని రకాలుగా ఆదరణ ఉంటుందన్నారు. ప్రజలు ప్రశాంతమైన పాలన కోరుకుంటున్నారని, అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షతోనే బీఆర్‌ఎస్ పార్టీ ఉద్భవించిందని అన్నారు. ప్రతి పల్లె, పట్టణంలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందని అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పినపాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. ప్రభుత్వం ప్రతి పల్లెలో మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని ఇందుకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తుందన్నారు. తొలుత ప్రభుత్వ విప్ రేగా వివిధ పార్టీలకు చెందిన 600 కుటుంబాలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరడంతో అందరికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సమావేశంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల, పట్టణ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్,ఆర్.రామిరెడ్డి, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, యూసప్ షరీఫ్, ఎడ్ల శ్రీను, తుంగల చంద్రకళ, వేముల లక్ష్మయ్య, వేమూరి రాఘవేంద్రరావు, బూర్గుల సంజీవరావు, భూమయ్య, ఉదయ్, లింగయ్య, దాసరి వెంకన్న, రాణి, మాధవి, సుహాసిని, సుప్రియ, జోస్న తదితరులు పాల్గొన్నారు.